

అసైన్డ్ భూముల రైతులకు పట్టా పుస్తకాలివ్వాలి

నవతెలంగాణ-సంగారెడ్డి: కొండాపూర్ మండలంలోని మునిదేవునిపల్లి గ్రామంలో గల రైతుల అసైన్డ్ భూములకు పట్టాపాసు పుస్తకాలివ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ వద్ద రైతులతో కలిసి నిరసన చేపట్టి.. అనంతరం డీఆర్ఓ నగేష్‌కి వినతిపత్రం అందజేశారు. జయరాజు మాట్లాడుతూ మునిదేవునిపల్లి గ్రామంలో గల 92, 154 సర్వే నెంబర్‌లలో ప్రభుత్వం పట్టాలిచ్చిన భూమిని కొన్నేండ్లుగా పేదలు సాగు చేసుకుంటున్నారన్నారు. అయితే వారికి ఇప్పటి వరకు కొత్త పట్టా పాస్‌పుస్తకాలను ఇవ్వలేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత భూప్రక్షాళన పేరుతో వారి పేర్లను నిలిపివేశారని.. ఇది సరికాదన్నారు. ధరణిలో పేరు లేకపోవడంతో రైతుబంధు, రైతుబీమా ఇతర ప్రభుత్వ పథకాలు ఆ పేదలకు రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి సాగులో ఉన్న రైతులకు పట్టాపాసు బుక్కులు ఇచ్చి.. వారి పేర్లను ధరణి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. వారికి పాస్ పుస్తకాలు ఇచ్చే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం. నర్సింహులు, రైతులు చంద్రయ్య, రాములు, రవి తదితరులు పాల్గొన్నారు.

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట



నవతెలంగాణ 1


మంగళవారం 25 జూలై 2023

ఐదుగురికి కన్‌ఫాం టెన్షన్

ఉమ్మడి మెదక్ జిల్లాలో బీఆర్ఎస్‌కు 8 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలున్నారు. ఆ సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో నలుగురికి టికెట్ కన్‌ఫామనే చెప్పాలి. ఎందుకంటే అక్కడ పోటీ కనిపించట్లేదు. మిగతా నలుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో ఎవరికి ఛాన్స్ వస్తుందో ఇప్పుడే చెప్పలేని పరిస్థితి. ఆ నాలుగు నియోజకవర్గాల్లో సిట్టింగ్‌లతో పాటు టికెట్ ఆశిస్తున్న వాళ్లతో పోటీ తీవ్రంగా ఉండడంతో బీఫామ్ చేతికొచ్చే వరకు ఆ సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టెన్షన్ తప్పదంటున్నారు.

- బీఆర్ఎస్‌కు 8 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు
- గజ్వేల్, సిద్దిపేట, అందోల్, నారాయణఖేడ్‌లో సిట్టింగ్‌లకు కన్‌ఫాం
- పటాన్‌చెరు, జహీరాబాద్, మెదక్, నర్సాపూర్‌లో... చివరి వరకూ సిట్టింగ్‌లకు తప్పని టెన్షన్
- దుబ్బాకలో ప్రభాకర్‌రెడ్డికి లైన్ క్లీయర్ • సంగారెడ్డిలో చింత, పట్నం పేర్లు పరిశీలన







నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

బీఆర్ఎస్‌లో నలురుగు సిట్టింగ్ ఎమ్మెల్యేలు మళ్లీ అవే స్థానాల నుంచి పోటీ చేయనున్నారు. వారికి పోటీ లేకపోవడంతో మళ్లీ బరిలో దిగనున్నారు. సీఎం కేసీఆర్ గజ్వేల్ నుంచే పోటీ చేస్తారని ఆ పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. కేసీఆర్‌ను కాదని ఎవరూ టికెట్ ఆశించే పరిస్థితి గజ్వేల్‌లో లేదు. సిద్దిపేట నుంచి మంత్రి హరీశ్‌రావుకు పోటీయే లేదు. నారాయణఖేడ్ నియోజకవర్గం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికే ఛాన్స్ రానుంది. మూడోసారి కూడా ఆయనే బీఆర్ఎస్ తరఫున పోటీ చేయనున్నారు. హుస్నాబాద్ సిట్టింగ్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు కూడా టికెట్ కన్‌ఫాం అంటున్నారు. అందోల్ నియోజకవర్గంలోనూ సిట్టింగ్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌కే రెండోసారి ఛాన్స్ రానుంది. అక్కడ టికెట్ ఆశిస్తున్న ఒకరిద్దరి పేర్లు వినిపిస్తున్నా చంటి క్రాంతి కిరణ్‌ను పక్కన పెట్టే పరిస్థితిలేదు.

ఆ నలుగురి సీట్లకు గట్టి పోటీ

పటాన్‌చెరు నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మళ్లీ తనకే టికెట్ వస్తుందనే ధీమాలో ఉన్నారు. ఇటీవల నియోజకవర్గ కేంద్రంలో జరిగిన సభలో పాల్గొన్న సీఎం కేసీఆర్ మాట్లాడుతూ మహిపాల్‌రెడ్డిని మళ్లీ ఆశీర్వదించాలని ప్రజల్ని కోరారు. సీఎం మాటతో మహిపాల్‌రెడ్డికే మళ్లీ టికెట్ అన్న సంకేతం వెళ్లింది. నీలం మధు కూడా టికెట్ కోసం గట్టి ప్రయత్నం చేస్తున్నారు. కొల్లూరులో డబుల్ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో నీలం మధు ఏర్పాటు చేసిన ... కార్యక్రమం సీఎం కేసీఆర్‌ను ఆకర్షించింది. నీలం మధును ఒకసారి ప్రగతి భవన్‌కు తీసుకురావాలని మంత్రి హరీశ్‌రావుకు చెప్పడంతో నీలం మధుకు కూడా ఆశలు పెరిగాయి. అయితే గూడెం మహిపాల్‌రెడ్డికి ఎమ్మెల్యే టికెట్ ఇస్తారా? ఎంపీ టికెట్ ఇస్తారా? అనే చర్చ కూడా ఉంది. ఇక మెదక్ సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి విషయంలోనూ ఇంకా క్లారిటీ రానట్లు ప్రచారం జరుగుతుంది. ఆమె మాత్రం తనకే టికెట్ అన్నట్లుగా సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ప్రజల్ని అంటిపెట్టుకుని పని చేస్తున్నారు. ఇక్కడ బీఆర్ఎస్ నుంచి టికెట్ ఆశిస్తున్న మైనంపల్లి రోహిత్ కూడా టికెట్ కోసం గట్టి ప్రయత్నాలు సాగిస్తున్నారు. నియోజకవర్గమంతటా సేవా కార్యక్రమాలు చేస్తూ గట్టి పోటీదారుగా ప్రచారం చేసుకుంటున్నారు. మరోపక్క ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి కూడా టికెట్ రేసులో ఉన్నారు. సీఎంకు సన్నిహితుడుగా ఉన్నందున ఆయన కూడా టికెట్ తెచ్చుకోవచ్చనే చర్చ ఉంది. జహీరాబాద్ సిట్టింగ్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్యరావు పరిస్థితి కూడా ఇలానే ఉంది. ఇక్కడ కూడా టికెట్ ఆశిస్తున్న వాళ్లున్నారు. కాంగ్రెస్ నుంచి టికెట్ ఆశించిన నరోత్తం ఇటీవల సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు మంత్రి హరీశ్‌రావు, సీఎం కేసీఆర్ గట్టి హామీ ఇచ్చినట్లుగా చెబుతున్నారు. మరోపక్క సామాజిక కార్యకర్త ఢిల్లీ వసంత్ కూడా బీఆర్ఎస్‌లో చేరారు. ఆయన కూడా టికెట్ ఆశిస్తున్నందున అధిష్టానం ఎవరికి బీ-ఫాం ఇస్తుందో ఇప్పట్లో తేలకపోవచ్చు. నర్సాపూర్ సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సీఎం కేసీఆర్‌కు క్లాస్‌మేట్ కావడంతో ఆయన తనకే టికెట్ అన్న ధీమాతో ఉన్నారు. ఆయనతో పాటు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి కూడా టికెట్ ఆశిస్తున్నారు. నియోజకవర్గమంతటా పర్యటిస్తున్నారు. మదన్‌రెడ్డికి వయసు పైబడినందున మరో పదవి ఇస్తారంటున్నారు.

దుబ్బాకలో కొత్త ప్రభాకర్‌రెడ్డికే ఛాన్స్

దుబ్బాక నుంచి మెదక్ ఎంపీగా ఉన్న కొత్త ప్రభాకర్‌రెడ్డికి లైన్ క్లియర్ అయ్యిందనే చెప్పాలి. ఆయన్ను నియోజకవర్గం చూసుకోవాలని సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ సూచించినందున్నే ఆర్నెళ్లుగా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. అభివృద్ధిపై దృష్టి సారించారు. మాజీ ఎమ్మెల్యే రామలింగారెడ్డి కుటుంబం నుంచి సతీష్‌రెడ్డి టికెట్ అడుగుతున్నా కొత్తకే టికెట్ రానుంది. సంగారెడ్డి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్, డీసీసీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. ఇద్దరు కూడా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. పార్టీపరంగా వ్యక్తిగతంగా కార్యక్రమాలు చేస్తున్నారు. ఎమ్మెల్యే జగ్గారెడ్డి మళ్లీ కాంగ్రెస్ నుంచే పోటీ చేస్తారా..? లేక బీఆర్ఎస్‌లోకి వస్తారా..? అనేది వేచి చూడాలి.







యోగ ఆనందదాయకం




- ఆరోగ్య సిద్దిపేట సాధించాలన్నదే మా ప్రయత్నం
- యోగ సాధకులకు మ్యాట్ పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు

నవ తెలంగాణ - సిద్దిపేట

యోగ చేస్తే రోజంతా ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉంటామని, క్రమపద్ధతిలో చేస్తే లైఫ్ స్పాన్ పెరుగుతుందని, సహజ సిద్ధమైన, అద్భుతమైన ఔషధం యోగ అని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. మా ప్రయత్నం ఆరోగ్య సిద్దిపేట అని, సాధన యోగాతో సాధ్యమైంతుందని, నిరంతరం యోగ కొనసాగించాలని అన్నారు. జిల్లా కేంద్రమైన సిద్దిపేట మున్సిపాలిటీ 22వ వార్డు శ్రీ చైతన్య స్కూల్‌లో యోగ శిక్షకులు తోట సతీశ్ ఆధ్వర్యంలో గత 10 రోజులుగా కొనసాగుతున్న ఉచిత ఆనంద యోగ క్యాంపు కార్యక్రమంలో హాజరై 100 మంది సాధకులకు మ్యాట్లను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మితమైన ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. మన ఆరోగ్యం మనమే కాపాడుకోవాలని యోగ, ప్రాణాయామం వల్ల కలిగే ఆరోగ్య సూత్రాలు చెప్పారు. నిత్యం క్యాంపు కార్యాలయంలో యోగ శిక్షణ తరగతులు జరుగుతున్నాయని, అలాగే పట్టణంలోని వార్డు వారీగా 10 రోజులు ఉచిత యోగ శిబిరం నిర్వహిస్తున్నామని, రేపట్నుంచి రైస్ మిల్లు అసోసియేషన్ లో ఆనంద యోగ ఉచిత శిక్షణ ప్రారంభమవుతుందని, దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, రాష్ట్ర యోగ అధ్యయన పరిషత్ సభ్యులు యోగా శిక్షకులు తోట సతీష్, కౌన్సిలర్ అరవింద్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

రాములవారి గుడికి 22 గుంటల స్థలం కేటాయించిన మంత్రి

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం ఏన్సాన్ పల్లి గ్రామంలో నిర్మించే శ్రీరాముడి దేవస్థానానికి మంత్రి హరీశ్‌రావు 22 గుంటల స్థలాన్ని కేటాయించినట్లు గ్రామ సర్పంచ్ రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ ఎల్లం సోమవారం తెలిపారు. మంత్రి హరీశ్‌రావు, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రొసీడింగ్ కాపీ తీసుకున్న అనంతరం వారు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా గ్రామంలో సీతారాముల కల్యాణాన్ని చెట్ల కింద, ఆరుబయట నిర్వహించాల్సి వస్తోందని అన్నారు. ఈ విషయాన్ని స్థానిక మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించి దేవస్థాన నిర్మాణానికి 22 గుంటల స్థలం కేటాయించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని గ్రామ ప్రజలము మంత్రికి రుణపడి ఉంటామని అన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ నాగుల స్రవంతి ప్రశాంత్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మణిపూర్ ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేయాలి

- సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో నల్లజెండాలతో నిరసన





నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్: మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేయాలని, మహిళలను వివస్త్రను చేసిన వారిని బహిరంగంగా ఉరితీయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటనపై నిరసన తెలియజేస్తూ సోమవారం సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో సిద్దిపేటలో నల్ల జెండాలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో ముగ్గురు మహిళలపై తీవ్రంగా దాడి చేసి అనంతరం అత్యాచారం చేసి ఇద్దరు మహిళలను చంపడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ ఘటన ప్రజాస్వామ్యానికే పెనుప్రమాదంగా మారిందన్నారు. నరేంద్ర మోడీ 9 ఏండ్ల పాలనలో దేశంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. బిజెపి ప్రభుత్వం జరిగిన ఘటనను దాచిపెట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రధాని మోడీ విదేశీ పర్యటన చేయడం సిగ్గుచేటన్నారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం పెరిగిపోయిందన్నారు. దేశవ్యాప్తంగా దళితులపై పేదవారిపై దాడులు జరుగుతున్నాయన్నారు. మోడీ ప్రభుత్వం మతోన్మాద అల్లరి మూకలను పెంచుతోందన్నారు. మోడీకి దేశ పట్ల గౌరవం లేదన్నారు. దేశ ప్రజల కోసం పరిపాలన చేయడం లేదన్నారు. ఈ ఘటనకు పాల్పడిన మోతి జాతికి చెందిన మతోన్మాదులను బహిరంగంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కిష్టాపురం లక్ష్మణ్, కనుకుంట్ల శంకర్, పట్టణ కార్యదర్శి బన్సీలాల్, జిల్లా కౌన్సిల్ సభ్యులు సంఘం మధు, బిక్షపతి నరసింహులు, మరియు సిపిఎం జిల్లా నాయకులు శశిధర్, గోపాల స్వామి, రవి పాల్గొన్నారు.

నవ తెలంగాణ - సిద్దిపేట: బీజేపీ దుశ్చర్యలకు మణిపూర్ సంఘటనలే పరాకాష్ట అని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర నేత పొచబోయిన శ్రీ హరి యాదవ్ అన్నారు. సోమవారం సిద్దిపేట అంబేద్కర్ సర్కిల్‌లో మణిపూర్ మారణహోమంపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్ సంఘటనలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ అంటె అకృత్యాలను పెంచి, పోషించి అధికారంలోకి రావడమేనని ప్రశ్నించారు. మణిపూర్ ప్రజల అకాంక్షలను గుర్తించి శాంతియుత పరిస్థితి ఏర్పడటానికి శాంతి చర్చలే పరిష్కారమన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల ప్రతినిధులతో శాంతి చర్చల కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా మానవీయ పరిస్థితులు ఏర్పడటానికి మార్గం వేయాలన్నారు. శాంతిభద్రతల సమస్యగా మార్చి సైనిక అధిపత్యంతో అరచకాలను కొనసాగించవద్దని హెచ్చరించారు. మణిపూర్‌లో ముగ్గురు గిరిజన మహిళలను సాముహికంగా అత్యాచారం చేసి , నగ్నంగా ఊరేగించడం సభ్య సమాజానికే తలవంపు అని మండిపడ్డారు. భారత్ మాతాకి జై అంటూ మనువాదులు స్త్రీలను సాముహిక అత్యాచారాలు, నగ్నంగా ఊరేంచడం వారి నైజమన్నారు. ఈ సంఘటనతో బిజెపి నిజస్వరూపం బయట పెట్టుకుందన్నారు. మతతత్వ ఫాసిస్టు చర్యలకు పరాకాష్ట అన్నారు. రానున్న ఎన్నికలలో బిజెపిని ఓడించకపోతే మరిన్ని దారుణాలను చూడాల్సి వస్తుందన్నారు. మహిళలను దేవతలతో పోల్చుతూ ఇంతటి నీతిమాలిన దిగజారుడు చర్యలకు దిగడం తగదన్నారు. దారుణాన్ని అడ్డుకున్న ఓ మహిళ తండ్రిని, తమ్ముడిని కిరాతకంగా హత్య చేశారన్నారు. దేశ హెూ మంత్రి అమిషా, ప్రధాని మోడీలు ఈ సంఘటనకు బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలన్నారు. కార్యక్రమం లో డిబిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్ల శంకర్ ,డిబిఎఫ్ రాష్ట కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, జిల్లా నాయకులు భీమ్ శేఖర్, గన్ను తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యలు వెంటనే పరిష్కరించాలి

వినతులు స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ - మెదక్

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు సూచించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలకు సంబందించి 128 దరఖాస్తులు వచ్చాయి. ఆయా సమస్యలకు సంబందించిన వినతులను ఆర్డీఓ అంబాదాస్ రాజేశ్వర్ తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను ఆయా శాఖల అధికారులు పరిశీలించి దరఖాస్తుదారుని సమస్యను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించాలన్నారు. ఆయా శాఖలలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సంబంధిత శాఖాధికారులు పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అర్జిదారులు దూర ప్రాంతాల నుండి వస్తారని, వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కాగా ప్రజావాణి కి వచ్చి అర్జిని అందజేసిన కౌడిపల్లి మండలం కూకట్లపల్లి గ్రామానికి చెందిన గొల్ల దుర్గయ్య అనే వికలాంగునికి మూడు చక్రాల సైకిల్ ని అదనపు కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




ప్రజా సమస్యలు సత్వర పరిష్కారాన్ని ప్రత్యేక చొరవ చూపాలి

- అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్

నవ తెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆమె ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి పలువురు అర్జిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో భూ సంబంధిత, రెండు పడక గదులు ఇండ్లు, ఆసరా పింఛన్ల మరియు ఇతర అర్జిలు మొత్తం 31 వచ్చాయి. అర్జిదారులకు న్యాయం చేసి తిరిగి అర్జి పెట్టుకోకుండా పని చెయ్యాలని అధికారులను ఆదేశించారు.

మెదక్ సబ్ జైలును తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి



నవతెలంగాణ - మెదక్

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అదేశాల మేరకు చైర్‌పర్సన్ కమ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మీ శారద సూచనల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ కమ్ సీనియర్ సివిల్ జడ్జి సీహెచ్ జితేందర్ సోమవారం మెదక్ సబ్ జైల్‌ను తనిఖీ చేశారు. ఖైదీల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. వంటశాల తనిఖీ చేసి ఆహారం గురించి జైలు పర్యవేక్షణ అధికారితో చర్చించారు. అనంతరం న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా ముద్దాయిలకు లీగల్ ఏడ్ అపాయింట్మెంట్, జైల్ అదాలత్, ప్రీ భార్గెనింగ్ వంటి వివిధ రకాల చట్టాలపై అవగాహన కల్పించారు. వి.నర్సింలు, రిటైనర్ లాయర్ పాల్గోన్నారు.

డిగ్రీ విద్యార్థిని అదశ్యం



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఇంట్లో నుంచి బయటికి వెళ్లిన డిగ్రీ చదువుతున్న విద్యార్థిని అదశ్యమైన ఘటన పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఇస్నాపూర్ పద్మారావునగర్ కాలనికి చెందిన కుమ్మరి పండరికి ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె కుమ్మరి భవాని(19) సంగారెడ్డి లోని తారా డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నది. ఈనెల 23న సాయంత్రం అందాజా ఆరు గంటల ప్రాంతంలో భవాని ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో అమ్మాయి తండ్రి పండరి ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ జగదీష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సంపూర్ణ పరిణతి గల వ్యక్తులుగా ఎదగండి



నవతెలంగాణ-పటాన్‌చెరు

విద్య, అంతర్ విభాగ నైపుణ్యాలతో పాటు ఇతరత్రా కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొని సంపూర్ణ పరిణతి గల వ్యక్తులుగా ఎదగాలని తొలి ఏడాది విద్యార్థులకు గీతం హైదరాబాద్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డీ.ఎస్.రావు ఉద్బోధించారు. గీతం హైదరాబాద్ లోని బీటెక్, ఎంటెక్, బీబీఏ, బీకాం, ఎంబీఏ, బీఎస్సీ, ఎమ్మెస్సీ, బీఏ, ఎంఏ, ఫార్మశీ, ఆర్కిటెక్చర్ కోర్సుల్లో చేరిన తొలి ఏడాది విద్యార్థుల ప్రవేశ (ఇండక్షన్) కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రొఫెసర్ డీఎస్ రావు స్వాగతం పలికి శుభాభినందనలు తెలిపారు. హైదరాబాద్ ప్రాంగణంలోని ఇంజనీరింగ్, మేనేజ్మెంట్, సైన్స్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్స్ తో పాటు కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీల గురించి ఆయన సంక్షిప్తంగా వివరించారు. అంతర్ విభాగ విద్య, నైపుణ్యాలను సాధించడానికి ఇటువంటి సదుపాయం ఎంతో ఉపకరిస్తుందన్నారు. నిరంత మూల్యాంకన ప్రక్రియను గీతం లో ఆచరిస్తు న్నామని, వారాంతంలో ఏదో ఒక పరీక్ష నిర్వహించి, విద్యార్థుల ఎదుగుదలపై ఒక అవగాహనకు వస్తామని చెప్పారు. కార్యక్రమం ముగింపులో, బీటెక్ తొలి ఏడాది సమన్వయకర్త ప్రొఫెసర్ అక్కలక్ష్మి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ రెండు వారాల ఇండక్షన్ లో ఏయే కార్యక్రమాలు చేపట్టబోతోందీ, ప్రాంగణం లోని వనరులు, వెబ్‌సైట్‌ను వినియోగించే విధానం, ఇతరత్రా మౌలిక సదుపాయాలు, ఏయే తరగతులను ఎక్కడ నిర్వహిస్తోందని చెప్పడంతో పాటు ఆయా విభాగాల బాధ్యులను విద్యార్థులకు పరిచయం చేశారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీఆర్ శాస్త్రి, బీ-స్కూల్ డైరెక్టర్ ప్రొఫెసర్ వినయ్ కుమార్, సైన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దత్తాత్రి కె.నగేష్, హ్యుమానిటీస్ ఇన్చార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ డీఆర్పీ చంద్రశేఖర్, ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీఎస్ కుమార్, ఆర్కిటెక్చర్ డైరెక్టర్ ప్రొఫెసర్ సునీల్ కుమార్ తదితరులు తొలి ఏడాది విద్యార్థులను స్వాగతించడంతో పాటు తమ స్కూళ్ల గురించి క్లుప్తంగా వివరించారు.

తహసీల్‌లో యువరైతు ఆత్మహత్యా యత్నం



నవ తెలంగాణ - చేగుంట: తమకున్న ఏడెకరాల సొంత పట్ట భూమి అందులో నుంచి రెండు ఎకరాల నర భూమి కబ్జాకు గురైందని, పలుమార్లు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో చేగుంట తహసీల్ ఎదుట యువరైతు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. చేగుంట పట్టణానికి చెందిన సంద్రుగు రవికి సర్వే నెంబర్ 51/14/3లో మూడు ఎకరాల భూమి, సర్వేనెంబర్ 51/14/2లో నాలుగు ఎకరాలు మొత్తం 7 ఎకరాల పట్టా భూమి ఉంది. ఇందులో రెండున్నర ఎకరాలు మురడి నాగభూషణం కుటుంబీకులు కబ్జా చేశారని, ఈ విషయంపై అనేకసార్లు తహసీల్దార్, ఆర్డిఓ, కలెక్టర్, కార్యాలయాల చుట్టూ తిరిగి ఎన్ని ఫిర్యాదులు ఇచ్చినా అధికారులు స్పందించడం లేదన్నారు. తన భూమి కబ్జా చేసిన నాగభూషణం కుమారుడు రాజు ఆదివారం రాత్రికి రాత్రే తన భూమిలో బోరు వేసినాడని, పంపు మోటారు దించుతున్నాడని తెలిపారు. వారితో వాదనకు దిగలేక, మరోపక్క అధికారులు పట్టించుకోకపోవడంతో మనోవేదనకు గురై తహసీల్దార్ కార్యాలయానికి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చాడు. వెంటనే తెచ్చుకున్న పెట్రోల్ బాటిల్ తనపై పోసుకొని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు, తక్షణమే స్పందించిన తహసీల్దార్ శ్రీనివాసరావు అతని భూమి వద్దకు వెళ్లి పరిశీలించారు. ఇద్దరిని పిలిపించి టైటిల్ రికార్డుల ప్రకారం సర్వే చేయించి ఎవరికీ ఇబ్బంది కలగకుండా ఎవరి భూమి వారికే చెందేలా చూస్తానని హామీ ఇచ్చారు. అప్పటివరకు ఎవరు ఈ భూమిలో ఎలాంటి పనులు చేయరాదని తెలిపారు.

కడుపునొప్పితో చిన్నారి మృతి



నవతెలంగాణ వెల్దుర్తి

కడుపునొప్పి బాధతో చిన్నారి మృతి చెందిన సంఘటన పెద్దమ్మ తండాలో సోమవారం జరిగింది. మండలలోని మహమ్మద్ నగర్ తండా గ్రామపంచాయతీ పెద్దమ్మ గడ్డ తండాకు చెందిన కోళ్ల రేణుక బాబు దంపతుల కూతురు అక్షర(10) సోమవారం కడుపు నొప్పి అంటూ తల్లి రేణుకకు చెప్పి కిందపడి కొట్టుకుంటోంది. వెంటనే చిన్నారిని తల్లిదండ్రులు ఆసుపత్రికి తలించడానికి ప్రయత్నం చేశారు. వాహన సౌకర్యం లేకపోవడం.. దానికి తోడు రోడ్డు మొత్తం చిత్తడిగా ఉండడంతో ఏ వాహనం తండాకు రాలేదు. ద్విచక్ర వాహనాలకు వెళ్లడానికి కూడా రోడ్డు ఇబ్బందికరంగా ఉంది. ద్విచక్ర వాహనంపై చిన్నారిని తరలిస్తుండగా మార్గమధ్యంలో చిన్నారి మృతి చెందింది. రోడ్డు బాగుంటే సకాలంలో చిన్నారిని ఆసుపత్రికి తరలించేవారమని తండావాసుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కన్నాన్‌పల్లిలో వైకుంఠ రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-జోగిపేట

ఆందోల్ మండలంలోని కన్నానాపల్లి గ్రామంలో ధీరణ్‌రెడ్డి తన తల్లి దండ్రులు లక్ష్మమ్మ, మోహన్‌రెడ్డిల జ్ఞాపకార్థం రూ.2.5 లక్షలతో ఏర్పాటు చేసిన వైకుంఠరథాన్ని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ సోమవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంతిమ సంస్కారాలు కూడా అత్యంత గౌరవంగా సాగాలని సీఎం కేసీఆర్ కోరుకుంటున్నారన్నారని.. అందుకే దేశంలో ఎక్కడాలేని విధంగా వైకుంఠ దామా లను ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదాగౌడ్, ఎంపిటీసీ గజేందర్‌రెడ్డి, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి, ఆందోల్ ఎంపీపీ బాల య్య వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి,మాజీ డీసీసీబి జిల్లా ఉపాధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మీకాంతరెడ్డి, గ్రామాధ్యక్షుడు గజేందర్ రెడ్డి, తాలెల్మ ఎత్తిపోతల పథకం చైర్మెన్ లింగాగౌడ్, మాజీ సర్పంచులు మాణిక్‌రెడ్డి, వెంకటేశం, బీఆర్ఎస్ నాయకులు సంగమేశ్వర్, వెంకట్‌రెడ్డి, ఈశ్వర్, శ్రీనివాస్‌రెడ్డి, మాధవ్‌రెడ్డి, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అడిషనల్ కలెక్టర్లను కలిసిన టీఎన్జీవోస్ నాయకులు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా నూతన అదనపు కలెకర్లు చంద్రశేఖర్ బడుగు ఐఏఎస్‌ని, మాధురి ఐఏఎస్‌ని సోమవారం టీఎన్జీవోస్ సంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు ఎం.నర్సింలు, నూతనంగా ఏర్పాటు చేసిన అడహాక్ కమిటీ జిల్లా కన్వీనర్ ఎండి.ఖాజా గౌస్ మొయినుద్దీన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కో-కన్వీనర్ కసిని శ్రీకాంత్ రాష్ట్ర కార్యదర్శి వేల్పూర్ రవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతి శ్రీనివాస్, సంఘ బాధ్యులు సుధామణి, సిటీ యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్, శ్రీనివాస్, శివరాజ్, యాదవ రెడ్డి, గోపాల్, నవాజ్, కొండల్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేత

నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని బొబ్బిలిగామ గ్రామానికి చెందిన అశోక్ గౌడ్ ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురై మృతి చెందారు. దీంతో ఆయన భార్య సరితకు ప్రభుత్వం ద్వారా రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియాను రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింతా ప్రభాకర్ మంజూరు చేయించారు. అంతేకాకుండా విద్యుత్ ఏడి వీరారెడ్డితో కలిసి సోమవారం బొబ్బిలిగామ గ్రామానికి వెళ్లి సరితకు సంబంధిత చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని విద్యుత్ అధికారులకు సూచించారు. అనంతరం గ్రామానికి రహదారి, గ్రామంలో సీసీరోడ్లు మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, సర్పంచ్ నల్లోల కుమార్, ఎంపీటీసీ సంతోష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సుధీర్ రెడ్డి, సొసైటీ చైర్మెన్ రత్నాకర్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, సుధాకర్, సర్పంచ్ లు శ్రీహరి, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, హనుమంత్ రెడ్డి, నరేష్ గౌడ్, సలావుద్దీన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాములు సీనియర్ నాయకులు యధా గౌడ్, రాజు నబి చోటుమియా, సామెల్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైనార్టీల ఆత్మబంధువు సీఎం కేసీఆర్



నవతెలంగాణ-పటాన్‌చెరు

రాష్ట్రంలోని మైనార్టీల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష రూపాయల ఆర్థిక సాయం పథకం ప్రకటించడం పట్ల పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.మైనార్టీల ఆత్మబంధువు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. నూతన పథకం మైనార్టీల ఆర్థిక స్వావలం బనకు ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. విద్య, ఉపాధి సహా పలు రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు పథకాలను అమలు చేసస్తూ మైనార్టీల్లోని పేదరికాన్ని, వెనుకబాటును తొలగించేందుకు కృషి కొనసాగుతున్నదన్నారు. నియోజకవర్గ పరిధిలోని మైనార్టీలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



ఛలో సంగారెడ్డి కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు

గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె డిమాండ్ల సాధన కోసం ఈనెల 27న తలపెట్టిన ఛలో సంగారెడ్డి కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని శ్రామిక భవన్‌లో ఆ సంఘం నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులు వారి సమస్యల పరిష్కరం కోసం గత 19 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వంలో చలనం లేకుండా పోయిందన్నారు. బిల్ కలెక్టర్, కారోబార్లకు కనీస వేతనం రూ.19,600, పారిశుధ్య కార్మికులకు రూ.16,600 చెల్లించాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారిని జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతులు కల్పించాలన్నారు. పటాన్‌చెరు మండలంలోని రుద్రారం, భానూర్, ఇంద్రేశం గ్రామాల్లో గత 3 నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిన్నారం, అమీన్‌పూర్, గుమ్మడిదల మండలాల్లో కూడా జీతాలు పెండింగులో వున్నాయన్నారు. సబ్బులు, నూనెలు, టవల్స్, చెప్పులు సమయానికి ఇవ్వడం లేదని వాపోయారు. అదేవిధంగా యూనిఫాంలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మెను నీరు కార్చడానికి పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓలు కార్మికులను బయపెడుతున్నారని ఆరోపించారు.సమ్మెలోకి వెళ్తున్నామని సమ్మె నోటీసు ఇచ్చిన తర్వాత అధికారులు ఇలాంటి చర్యలకు పాల్పడితే సహించేది లేదన్నారు. డిమాండ్ల పరిష్కారం కోసం ఈనెల 27న జరిగే ఛలో కలెక్టరేట్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి, వేణు, జంగయ్య, శ్రీనివాస్, రాజు, మల్లేశ్, మానయ్య పాల్గొన్నారు.



రాయల్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే

నవతెలంగాణ-సంగారెడ్డి

రాయల్స్ జూనియర్ కాలేజ్‌లో ఫ్రెషర్స్ డే తో పాటు.. జేఈఈ, ఎన్ఈఈటిలో సత్తా చాటిన విద్యార్థులకు సంగారెడ్డి పట్టణంలోని సిటీ ఆడిటోరియంలో కళాశాల ప్రిన్సిపాల్ కృపానిధి ఆధ్వర్యంలో అభినందన సభను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సరస్వతి మాతా చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జేఈఈ మెన్స్‌లో సత్తా చాటిన విద్యార్థి ఎన్. కళ్యాణ్, ఎన్ఈఈటిలో సత్తా చాటిన విద్యార్థిని జన్నత్ జావిద లకు ఒక్కొక్కరి రూ.15 వేల చెక్కును డీఎస్పీ రమేష్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. లక్ష్యం పెట్టుకుని విద్యార్థులు చదవాలని సూచించారు. స్వీయ క్రమశిక్షణ ద్వారా విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. అమ్మాయిలకు ఎలాంటి ఆపదలు ఎదురైనా నేరుగా పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేయాలన్నారు. మొబైల్ ఫోన్‌ను జాగ్రత్తగా ఉపయోగించాలని అన్నారు. సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో వ్యక్తిగత ఫోటోలను అప్లోడ్ చేయడం వల్ల ఎన్నో అనార్థాలకు దారితీస్తుందన్నారు. విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చునన్నారు. జేఈఈ మెయిన్స్, నీటిలో సాధించిన విద్యార్థులకు అభినందించారు. యువజన సంఘాల అధ్యక్షులు కూన వేణు మాట్లాడుతూ.. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా విద్యార్థులు ఇష్టపడి చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అల్లరించాయి.

ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు(కేటీఆర్) జన్మదిన వేడుకలను సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పలు చోట్ల అన్నదాన కార్యక్రమం, రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం కేక్ కట్ చేసి.. ఘనంగా సంబురాలు జరిపారు.



















నవతెలంగాణ-సంగారెడ్డి

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను సంగారెడ్డి పట్టణంలోని చింతా ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మహిళలతో కలిసి చింత ప్రభాకర్ కేక్ కట్ చేశారు. మంత్రి కేటీఆర్ కు సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ ప్రభు గౌడ్, జెడ్పీటీసీ కొండల్‌రెడ్డి, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు, నర్సింలు, నక్క నాగరాజు గౌడ్, విజేందర్ రెడ్డి, లాడా మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని ఐబి వద్ద కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, టపాసులు పేల్చారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్నం మాణిక్యం మాట్లాడుతూ.. మంత్రి కేటీఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు బీరయ్య యాదవ్, కొండాపూర్ మండల ఎంపీపీ మనోజ్ రెడ్డి , వైఎస్ ఆర్సిపి జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర మహిళ నాయకురాలు మందుల వరలక్ష్మి, కొండాపూర్ మండలం రైతుబంధు అధ్యక్షులు మల్లేశం, బీఆర్ఎస్ నాయకులు నగేష్, బిక్షపతి, ప్రేమానందం, ప్రతాప్‌రెడ్డి, పిఎంకే యువసేన నాయకులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

పటాన్‌చెరు : పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ ఘనంగా నిర్వహించారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని పంచముఖి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. తదనంతరం ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఐటీ రంగానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చి యువతకు ఆశా కిరణంగా నిలిచిన మహోన్నత నాయకుడు మంత్రి కేటీఆర్ అని ప్రశంసించారు. తన జన్మదిన వేడుకలను హంగు ఆర్భాటాలకు దూరంగా నిర్వహించాలన్న మంత్రి సూచన మేరకు అమీన్పూర్ అనాధ ఆశ్రమాన్ని దత్తత తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, నాయకులు వెంకట్‌రెడ్డి, గూడెం మధుసూదన్‌రెడ్డి, వెంకటేష్ గౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, హెచ్చిసి కమిటీ మెంబర్ శ్రీను, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జహీరాబాద్ : జహీరాబాద్‌లోని స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కే.మాణిక్‌రావు ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ.. దేశంలోనే చురుకైన మంత్రి కేటీఆర్ అన్నారు. ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్‌లు మంకల్ సుభాష్, అల్లాడి నర్సింలు,టౌన్ ప్రెసిడెంట్ మోహిఉద్దిన్, మాజీ మార్కెట్ చైర్మెన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మెన్ విజయకుమార్, ఆలయ చైర్మెన్ వెంకటేశం, సీనియర్ నాయకులు వైద్యనాత్, బండి మోహన్, నారాయణ, శ్రీకాంత్. రెడ్డి, ఇజ్రాయేల్ బాబీ, ముర్తుజా, గణేష్, తిమోతి,లక్ష్మి కాంత్, లక్ష్మయ్య ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : మంత్రి కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం అందోల్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చంటి క్రాంతి కేక్ కట్ చేసి.. అనంతరం విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా తీసుకురావడంలో కేటీఆర్ పాత్ర కీలకమన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర కీలకమన్నారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి,సాయికుమార్, అందోల్ ఎంపీపీ బాలయ్య, వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి, జోగిపేట మున్సిపల్ చైర్మన్ మల్లయ్య వైస్ చైర్మన్ ప్రవీణ్, మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మీకాంతరెడ్డి, మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, విజయ్, తాలెల్మ సర్పంచ్ లింగా గౌడ్, కౌన్సిలర్లు సుమిత్ర సత్యం, భవాని నాగరత్నం గౌడ్, దుర్గేష్, భాగ్యలక్ష్మి లక్ష్మణ్, పట్టణ అధ్యక్షులు చాపల వెంకటేశం, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదల : మండల కేంద్రంలో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేయించి.. మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం గుమ్మడిదల సర్పంచ్ సిమ్ముల నరసింహారెడ్డి, ఎంపీటీసీ ప్రభాకర్ రెడ్డి, నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, నక్క వెంకటేష్ గౌడ్ తదితరులు కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు షేక్ హుస్సేన్, నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : మండల కేంద్రంలో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. జిన్నారం వనదుర్గ దేవి ఆలయంలో ప్రత్యేక ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం జిన్నారం మాజీ ఎంపిటిసి శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ నీలం సంజీవ ఆధ్వర్యంలో గ్రామంలోని వికలాంగులకు ఆర్థిక సహాయం అందించి దుప్పట్లను పంపిణీ చేశారు. తదనంతరం జిన్నారం గిరిజన గురుకుల విద్యాలయంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గొర్ల శ్రీనివాస్ యాదవ్, గోకర్ శ్రీధర్ గౌడ్,ఏర్పుల లింగం,కో ఆప్షన్ సభ్యులు గోపగౌని శ్రీనివాస్ గౌడ్,నాయకులు బ్రహ్మేందర్ గౌడ్, మంద రమేష్,తోట నర్సింగ్ రావు, నీలం మోహన్, గోపగోని గోపి గౌడ్, సంతోష్ గౌడ్, వడ్ల జీత చారి, తోట రాము, పెద్దమ్మ గూడెం శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్ఫూర్తితో సామాజిక ప్రజాహిత కార్యక్రమాలను పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మార్గదర్శకంలో ఇతోధికంగా నిర్వహించనున్నట్టు బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేష్ గౌడ్ తెలిపారు. కేటీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా చేపట్టిన కేటీఆర్ జన్మదిన వేడుకల్లో వెంకటేశం గౌడ్ పాల్గొన్నారు. పంచముఖి హనుమాన్ దేవాలయంలో, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఎమ్మెల్యే గూడెం మైపాల్‌రెడ్డి నేతృత్వంలో కేటీఆర్ జన్మదిన సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు పార్టీ శ్రేణుల్లో పండుగ వాతావరణ నింపాయని వెంకటేశం గౌడ్ అన్నారు.

మునిపల్లి : మండలంలోని మేళాసంఘంలో బీఆర్ఎస్ జెండా వద్ద యువత అధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలో చెట్లు నాటారు. ఒకరికొకరు కేకును తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో యువత అధ్యక్షుడు బోయిని శీను, కో ఆప్షన్ సభ్యుడు సల్లావుద్దీన్, మైనార్టీ నాయకుడు కుద్బోదిన్, నాగులపల్లి శీను, అమీనోదిన్, బోడిషట్ పల్లి అధ్యక్షుడు దత్తు,అప్సర్, అక్రమ్, రియస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమాన్ని దత్తత తీసుకున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-అమీన్‌పూర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మున్సిపల్ ఐటీ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారకరామారావు(కేటీఆర్) జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని మహిమ మినిస్ట్రీస్ అనాధ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. తన పుట్టిన రోజును హంగు ఆర్బాటాలకు దూరంగా నిరుపేదల సంక్షే మానికి అండగా నిలుస్తూ నిర్వహించాలన్న మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు.. మహిమా మినిస్ట్రీస్ అనాధ ఆశ్రమాన్ని దత్తత తీసుకుంటున్నట్టు ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రకటించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అనాధ పిల్లలతో కలిసి టిఫిన్ చేశారు. కొద్దిసేపు వారితో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులను కోల్పోయి మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న అనాధ పిల్లలను చేరదీసి ఆశ్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఆశ్రమంలో చదువుకుంటున్న విద్యార్థులందరికీ సొంత నిధులతో భోజనం, యూనిఫామ్, ఉన్నత విద్యను అందించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్ర మంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్
- సోమవారం ప్రజావాణిలో 68 అర్జీలు



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజావాణిలో వివిధ సమస్యలకు సంబంధించి అందిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించడం పై ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా నలు మూలల నుండి వచ్చిన అర్జీదార్ల నుంచి అదనపు కలెక్టర్లతో కలిసి కలెక్టర్ శరత్ దరఖాస్తులను స్వీకరించారు. వివిధ శాఖలకు కేటాయించిన కౌంటర్లలో ప్రజలు ఆయా సమస్యలకు సంబంధించిన ఆర్జీలను సంబంధిత అధికారులకు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రజావాణిలో ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పెట్టుకున్న అర్జీలను పరిశీలించి తమ పరిధిలో చేయగలిగినవి పరిష్కరించాలని, పరిష్కారం కానీ వాటికి సంబంధించి సంబంధిత ఆర్జిదారుకు పూర్తి వివరణతో సంబంధిత పరిష్కారం ఎక్కడ ఉన్నదన్నది తెలియజేయాలన్నారు. సమస్యల పరిష్కారంలో జాప్యం చేయరాదన్నారు. పిటిషనర్స్‌ను ప్రతివారం తిప్పించరాదని హితవు పలికారు. ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు విధిగా హాజరు కావాలన్నారు. అన్ని శాఖల అధికారులు గ్రీవెన్స్ సంబంధించిన ఆయా రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని, వచ్చిన ఫిర్యాదులు, పరిష్కరించినవి, పెండింగ్లో ఉన్న వివరాలను ఆయా రిజిస్టర్ లలో అప్డేట్ చేయాలని సూచించారు. ఆయా రిజిస్టర్‌లను సూపర్ చెక్ చేస్తానని స్పష్టం చేశారు. రెవిన్యూ డివిజనల్ అధికారులు రిపీట్ పిటిషనర్స్ రిజిస్టర్‌ను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ప్రజావాణికి అధికారులు నిర్ణీత సమయంలోగా హాజరు కావాలని సూచించారు. చౌటుకూరు మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన మన్నె బుచ్చమ్మ గత ఆరు నెలల కింద తన భూమి మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేశానని, ఇంకా కాలేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చింది. అయితే మ్యూటేషన్ పూర్తయిందని, ఎలాంటి పెండింగ్ లేదని తెలిపి పాస్‌బుక్ ప్రతిని ఆమెకు అందజేసి, ఇక మళ్లీ ప్రజావాణి రావాల్సిన అవసరం లేదని, ఒరిజనల్ పాస్ బుక్ ఇంటికే వస్తుందని బుచ్చమ్మకు చెప్పారు. కాగా మొత్తంగా ప్రజావాణికి 68 దరఖాస్తులు రాగా, అందులో 29 రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాగా, మిగిలినవి ల్యాండ్ సర్వే, పింఛన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత బంధు, బీసీల ఆర్థిక సాయం, కార్మిక శాఖ, ఆర్టీసీ, విజిలెన్స్, ఇరిగేషన్, వ్యవసాయ, ఉపాధి కల్పన, సివిల్ సప్లైస్ తదితర అంశాలపై అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. చంద్రశేఖర్, మాధురి, డీఆర్ఓ నగేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-కంగ్టి

ప్రభుత్వమందించే ఉచిత నోట్ పుస్తకాలను మండలంలోని యూపీఎస్, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలకు ఎంఈఓ శంకర్ సోమవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వం తీర్చిదిద్దుతున్నదన్నారు. మనఊరు-మనబడి కార్యక్రమంతో పాఠశాలల్లో అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నదన్నారు. నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నదన్నారు. ఉచిత పుస్తకాలు, నోట్ బుక్కులు, బట్టలు కూడా అందజేస్తున్నదన్నారు. సమయానుసారం విధులు నిర్వహించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల హెచ్ఎంలు, విఠల్ నాయక్, కిఫాఇత్ అలీ, సంగ్ సెట్టి, సీఆర్పీలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి అహర్నిశలు పాటుపడుతున్న కేటీఆర్



నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రజా సంక్షేమం కోసం మంత్రి కేటీఆర్ అహర్నిషలు పాటుపడుతున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం ఐటి, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు(కేటీఆర్) జన్మదిన వేడుకలను పటాన్‌చెరు పారిశ్రామికవాడలోని చిట్కుల్‌లో నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. మంత్రి కేటీఆర్ ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ చిట్కుల్‌లోని తుల్జా భవాని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.. చెట్లు నాటారు. అనంతరం ఇస్నాపూర్ చౌరస్తాలో కార్యకర్తలు, అభిమానుల మధ్య పుట్టినరోజు కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. తదనంతరం గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా దివ్యాంగుల జీవనోపాధి కేంద్రం ప్రారంభోత్సవం తోపాటు ఇద్దరు దివ్యాంగులకు జీవనోపాధికి ఉపయోగపడేలా రెండు కుట్టు మిషన్లను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్ పథకం కింద వికలాంగులకు రూ.4,016 పెంచిన సందర్భంగా కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మండలంలోని ఇంద్రేశం గ్రామ శివారులో మదర్ తెరిసా వృద్ధాశ్రమం లో వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేశారు. అటు పిమ్మట ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో నీలం మధు మాట్లాడుతూ.. రాష్ట్రానికి వేల కోట్లు పెట్టుబడులు అందించే పరిశ్రమలు తీసుకురావడంలో కేటీఆర్ పాత్ర కీలకమన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమ పథకాల అమల్లో ఆయన కృషిని తెలంగాణ ప్రజలు గుర్తుంచుకుంటారన్నారు. మరోపక్క రాష్ట్రంలో ఐటి పరిశ్రమలు అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రజానేత అన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు, పార్టీ కార్యకర్తలు,ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

వ్యాయామ శాలను ప్రారంభించిన సీఐ

నవతెలంగాణ-కంగ్టి

మండల కేంద్రమైన కంగ్టిలో స్థానిక సీఐ జక్కుల హన్మంతు సోమవారం వ్యాయామశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో ప్రతీ వ్యక్తికి వ్యాయామం అవసరమన్నారు. ప్రతీరోజు ఉదయం, సాయంత్రం వాకింగ్ చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా యువత చెడు అలవాటులను వదిలి చదువుతో పాటు వ్యాయామం అలవర్చుకోవాలన్నారు. ఇలాంటి మారుమూల ప్రాంతంలో ఈ సౌకర్యం కల్పించడం చాలాగొప్ప విషయమని సిబ్బందిని అభినందించారు. అనంతరం జిమ్ మాస్టర్ రాథోడ్ గణేశ్ సీఐని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కృష్ణ ముదిరాజ్, వెంకట్‌రెడ్డి, రాజుపాటిల్, జంగి ఎంపీటీసీ అంబదాస్ పాటిల్, మనోజ్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించాలని, అందుకు ఆసక్తిగల రైతులను గుర్తించి సాగుకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యాన, వెనుకబడిన తరగతులు, ఎస్సీ కార్పొరేషన్ తదితర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లాలో ఐదువేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యంగా ఉందన్నారు. వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కల్పించి ఆసక్తిగల రైతులను గుర్తించా లన్నారు. సాగుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. రెండో విడత దళిత బంధుకు సంబంధించి వచ్చిన దరఖాస్తులన్నింటిని త్వరితగతిన స్క్రుటిని చేయాలన్నారు. బీసీలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం పంపిణీకి సిద్ధం కావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ధరణిలో వచ్చిన దరఖాస్తులన్నింటిని త్వరితగతిన పరిష్కరించాలని, ఓటరు నమోదు, మార్పులు చేర్పులు, తొలగింపు తదితర దరఖాస్తులన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా రెండు రోజులలోగా క్లియర్ చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు.ఆయా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన ఆయా పనులు పూర్తయ్యేలా చొరవ చూపాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డీఆర్ఓ నగేష్, వ్యవసాయ శాఖ జేడి నరసింహారావు, ఉద్యాన శాఖ డిడి వెంకటేశ్వర్లు, బిసి సంక్షేమ అధికారి జగదీష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పోసానికుంటను రక్షించాలని వినతి



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 1015లో గల 2.30 గుంటలు గల పోసానికుంటను కాపాడాలని జిన్నారం మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్ బృందం మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయ ప్రకాష్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పొట్టి భాస్కర్ మాట్లాడుతూ.. దాదాపుగా 70 శాతం పోసానికుంట పూడ్చివేతకు గురైందన్నారు. ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. కుంట తూమును తొలగించడంతో ప్రస్తుతం నీళ్లు వృథాగా పోతున్నాయన్నారు. ఈ విషయమై గత రెండేండ్లుగా నీటిపారుదల అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య సంఘం ప్రతినిధులు జంగొని దుర్గయ్య, దోమడుగు శంకర్, నీలం సత్యనారాయణ, ఎండి సాజిద్, వెంకటేష్, దోమడుగు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి 20 కోట్లు మంజూరు



నవ తెలంగాణ-నర్సాపూర్ : నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్, టీయుఎఫ్ఐడీసీ నిధుల కింద రూ.20 కోట్ల నిధులను మంజూరు చేశారని ఎమ్మెల్యే మదన్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన నర్సాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడారు. మంత్రి కేటీఆర్ జన్మదిన కానుకగా నర్సాపూర్ మున్సిపాలిటీకి 20 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. ఈ నిధులతో నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి 20 కోట్లు మంజూరు చేసినందుకు మంత్రి కేటీఆర్‌కు నర్సాపూర్ మున్సిపాలిటీ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, నర్సాపూర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నహీముద్దీన్, కమిషనర్ వెంకట గోపాల్, కౌన్సిలర్లు అశోక్ గౌడ్, రామ్ చంద బీఆర్ఎస్ నాయకులు పంబ బిక్షపతి,, కుమ్మరి నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ కండక్టర్‌గా బెస్త శాఖయ్య



నవతెలంగాణ-కౌడిపల్లి

ఉత్తమ కండక్టర్ బెస్త శాఖయ్య నర్సాపూర్ డిపో అధికారులు గుర్తించి అవార్డు అదించారు. సోమవారం కౌడిపల్లి గ్రామానికి చెందిన బెస్త శేకయ్య గత మూడు నెలలుగా చేస్తున్న ఉద్యోగంలో ఆర్టీసీకి ఆదాయం తీసుకురావడంతో, అధికారులు గుర్తించి క్యాష్ అవార్డుకు అందించారు. ఈ సందర్భంగా శాఖయ్య మాట్లాడుతూ గత కొంతకాలంగా నర్సాపూర్ డిపో నుంచి గ్రామాలకు పల్లె వెలుగుల బస్సులు వేయడంతో ప్రతి ఒక్కరిని ప్రయాణికులను సురక్షితంగా ఇంటికి చేర్చడంలో ఆర్టీసీలోనే సురక్షితమని ప్రచారం చేయడంతో ప్రజలు బాగా ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణిస్తున్నారన్నారు. తనకు అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిపో ఇంచార్జ్ లక్ష్మణ్, నరేందర్, కండక్టర్ హుస్సేన్, శీను తదితరులు పాల్గొన్నారు.

గోదాంలో అవకతవకలతో తూకంలో తరుగు

- నష్టపోతున్నామంటున్న డీలర్లు
- సంబంధిత అధికారులు పట్టించుకోవాలని వేడుకోలు



నవ తెలంగాణ-నిజాంపేట

పీడీఎస్ బియ్యం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికి పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం. అందులో భాగంగానే నిరుపేద కుటుంబాలకు బియ్యాన్ని సరైన తూకం చేసి పంపిణీ చేయాలని నిబంధనలు ఉన్నప్పటికీ రామాయంపేట గోదాంలో నుంచి బియ్యం తక్కువగా వస్తున్నాయని మండల డీలర్లు ఆరోపిస్తున్నారు. ప్రతి 50 కిలోల బస్తాలో దాదాపు 46 కిలోలు తూకం చేసి గోదాం అధికారులు పంపిస్తున్నారని ఇదేమిటని గోదాం అధికారులను డీలర్లు ప్రశ్నిస్తే రైస్ మిల్లుల్లో నుంచి మాకు అదే విధంగా వస్తున్నందున మేము అదేవిధంగా మీకు పంపిస్తున్నామంటూ పొంతన లేని సమాధానాలు చెప్తున్నారని డీలర్లు ఆరోపిస్తున్నారు. ఒక బస్తాకు 4 కిలోల చొప్పున తక్కువ తూకం వస్తే, ఒక డీలర్‌కు 200 బస్తాలు వస్తే 8 క్వింటల్ల బియ్యం తరుగు వస్తున్నాయని డీలర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రామాయంపేటలోని గోదామును ప్రతి నెల తనిఖీ చేయాల్సిన అధికారులు ఒక్కసారి కూడా తనిఖీ చేయడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కొక్క డీలర్‌కు దాదాపు 8 క్వింటాళ్ల బియ్యం తక్కువ వస్తే రామాయంపేట మండల వ్యాప్తంగా డీలర్లకు వచ్చే తరుగు ఎంత పెద్దమొత్తంలో ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. సంబంధిత అధికారులు జిల్లా సివిల్ సప్లై అధికారులు పట్టించుకోవడంలేదని మండల వాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి గోదాంలో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.



వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించిన జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

తరచూ చేతులను కడుక్కుని స్వచ్ఛమైన నీటిని తాగడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం వర్షాకాలంలో పిల్లలకు అనేక వ్యాధులు సోకే అవకాశం ఉన్నందున వాటిబారిన పిల్లలు పడకుండా ముందు జాగ్రత్తగా జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్లాపూర్ పాఠశాలలో సోమవారం వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించి, శుభ్రమైన నీటిని మాత్రమే త్రాగాలన్నారు. చేతులను హ్యాండ్ వాష్ ద్వారా, ఒక పద్ధతిగా శుభ్రం చేసుకోవడం ద్వారా రోగాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండవచ్చని జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ తెలిపారు. పాఠశాల విద్యార్థులకు అవసరమైన హ్యాండ్ వాష్ లిక్విడ్ సరఫరా చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి మాట్లాడుతూ వర్షాకాలంలో చాలా మంది పిల్లలు నీటి గుంతలు, చెరువుల దగ్గరికి వెళ్ళి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు. కావున చెరువులు, నీటి గుంతల దగ్గరికి వెళ్లకుండా జాగ్రత్తగా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి, ఉపాధ్యాయురాలు పద్మావతి, జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, జిఎంఆర్ వాలంటీర్స్ జ్యోతి, పోచాలు పాల్గొన్నారు.

డబుల్ మోసం చేస్తున్న బీఆర్ఎస్

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ


నవతెలంగాణ-మెదక్



బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు డబుల్ బెడ్రూం ఇండ్ల ఆశ చూపి మోసం చేస్తోందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సోమవారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయం వద్ద బీజేపీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 30 లక్షల మంది డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకుంటే 26 లక్షల మందిని అర్హులుగా గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం కనీసం 30 వేల ఇండ్లను పూర్తిచేసి ఇచ్చిన పరిస్థితి లేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 17 వేల కోట్లను మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్రూంలకు ఉపయోగించకుండా నిధుల దుర్వినియోగానికి పాల్పడిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేస్తుందన్నారు. మెదక్‌లో వెయ్యి డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మిస్తామని చెప్పి నామమాత్రంగా 400 మందికి మాత్రమే ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, జిల్లా ఇంచార్జి మల్లారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందు జనార్దన్ రెడ్డి, కర్ణం ప్రణీత, జిల్లా ప్రధానకార్యదర్శి లు విజయ్, జిల్లా ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, మహిళ మోర్చా అధ్యక్షురాలు బెండ వీణ, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వ

18 లక్షలతో సీసీ రోడ్డు ప్రారంభం



నవతెలంగాణ-కౌడిపల్లి

అన్ని వర్గాల ప్రజలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేస్తామని ఎమ్మెల్యే మదన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కౌడిపల్లి మండలం కొట్టాలలో రూ.18 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే మదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలతో పాటు క్రైస్తవులకు కూడా 15శాతం ఫండ్ ఇస్తామన్నారు. బీద కుటుంబాలను అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈసారి వర్షాలు బాగా పడడంతో చెరువులు కుంటలు నిండడంతో పాటు ప్రాజెక్టులు నిండాలని దేవున్ని ప్రార్థించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి గిరిజన తండాలు, గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. అనంతరం చర్చిలో నియోజకవర్గ పాస్టర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. మైనార్టీలకు, క్రైస్తవులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కేటీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సార రామా గౌడ్, వైసీపీ నవీన్ కుమార్ గుప్తా నాయకులు గౌ రెడ్డి, రాజిరెడ్డి, ఎల్లం, గొర్రె వెంకట్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చంద్ర గౌడ్, తదితరులున్నారు.

విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఆగస్టు రెండో వారంలో జరిగే విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మాసాయిపేట యాదగిరి పేర్కొన్నారు. ఈ నెల చలో హైదరాబాద్‌కు సిద్ధం కావాలని సోమవారం మున్సిపల్ డివిజన్ తూప్రాన్‌లో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాల వద్ద ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా కార్యదర్శి సర్గల పరుశరాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మూడు దశాబ్దాలుగా ఏబీసీడీ వర్గీకరణ గురించి అలుపెరుగని పోరాటం చేశారని ఆయన పేర్కొన్నారు. రాత్రి పగలు ఎండ వాన చలి అని చూడకుండా రెండు రాష్ట్రాలు తిరుగుతూ సంఘాలను బలోపేతం చేస్తూ వర్గీకరణకు చివరి దశలో ఉన్నామన్నారు. ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో హైదరాబాద్ విశ్వరూప మహాసభ జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ, యాదగిరి చెట్లపల్లి. యాదగిరి మాదిగ సర్గల పరశురాములు మాదిగ, సత్యనారాయణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు

అదనపు కలెక్టర్ కలిసిన ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



బదిలీపై మెదక్‌కు నూతనంగా వచ్చిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేంకటేశ్వర్లును సోమవారం జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణు కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి, పుష్ప గుచ్ఛం అందజేశారు

నూతన తహసీల్దార్‌ను సన్మానించిన సర్పంచ్



నవతెలంగాణ-చేగుంట : నూతన తహసీల్దార్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ రావుకు సోమవారం చందాయిపేట గ్రామసర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్, ఉప సర్పంచ్ సంతోష్ కుమార్‌లు శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

తప్పులు లేకుండా ఓటర్ జాబితా చేయాలి

కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ కౌడిపల్లి



తప్పులు లేకుండా ఓటర్ జాబితా తయారు చేయాలని ఓటు హక్కు అందరి బాధ్యత అని మెదక్ కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. సోమవారం కౌడిపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఓటర్ సవరణ కార్యక్రమంపై బిఎల్ఓలకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడుతూ ఓటర్ సవరణ పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రజలు, రాజకీయ నాయకులతో కలిసిమెలిసి ఉంటూ ఓటర్ సవరణ నిర్వహించాలన్నారు. 18 సంవత్సరాల యువతీ యువకులకు, 20 నుంచి 29 సంవత్సరాల వారికి కచ్చితంగా ఓటు హక్కు కలిగి ఉండే విధంగా జాబితా తయారు చేయాలన్నారు. ఇతర జిల్లాల్లో చదువుకునే, బతుకుదెరువు కోసం వెళ్ళిన వారి ఓటరు జాబితా కూడా నమోదు చేయాలన్నారు. ముఖ్యంగా సాధారణ క్యాంపులో వికలాంగుల మెరిట్ ప్రకారం ఓటర్ లిస్టు తప్పులు లేకుండా సవరించాలన్నారు. వికలాంగులకు ఫార్మ్ 8 లో హెూటల్ జాబితా నమోదు చేయాలన్నారు. ఇంటింటికి అవగాహన కల్పిస్తూ ఓటర్లతో కలిసిమెలిసి ఉంటూ ఈవీఎం మిషన్లపై అవగాహన కలిగి ఉంటే ప్రజలకు అపోహాలు తొలగిపోతాయన్నారు. కౌడిపల్లి లో 57 ఈవీఎంలు ట్రెనింగ్ కోసం ఏర్పాటు చేస్తామన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత ఏ ఆర్ ఓ అధికారికి తెలపాలన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు వచ్చే నెల ఆగస్టు 21న అన్ని గ్రామాల ఓటర్ లిస్టు బిఎల్ఓ లకు అందజేస్తారని ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కౌడిపల్లి మండల వ్యాప్తంగా 39 మంది బిఎల్వోలు, నలుగురు సూపర్వైజర్లు పనిచేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్ఓ అధికారి కమలాద్రి, ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ తారాబాయి, ఆర్ ఐ శ్రీహరి, మాస్టర్ ట్రైనర్స్ సత్యనారాయణ, ప్రభాకర్ రెడ్డి, ఆయా గ్రామాల బిఎల్వోలు ఉన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

హాజరైన మెదక్ ఎంపీ, దుబ్బాక ఎమ్మెల్యే

నవతెలంగాణ-చేగుంట



పేదింటి ఆడబిడ్డను కళ్యాణ లక్ష్మి ద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్ మేనమామ అయి ఆదుకుంటున్నారని మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. చేగుంట మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావులు హాజరయ్యారు. అనంతరం మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన 44 లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ముందుకు వెళుతున్నారని, దళిత బంధు, బీసీ బంధు, ప్రస్తుతం ముస్లిం మైనార్టీ సోదరులకు మైనార్టీ బంధు పథకాలు ప్రవేశపెట్టి వారిని ఆదుకుంటున్నారన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ హాయంలో దళిత బంధుతో పాటు గిరిజన సోదరులకు గిరిజన బంధు కూడా ఇవ్వాలన్నారు. అలాగే ఇటీవల ప్రభుత్వం గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇచ్చారని, ఇంకా నార్సింగి, ఉమ్మడి చేగుంట మండలంలో గిరిజనుల పోడు భూముల పట్టాలు ఇవ్వనివి చాలా ఉన్నావని, వాటిని తక్షణమే గిరిజనులకు పట్టాలు ఇచ్చే విధంగా చూడాలన్నారు. పార్టీ జెండాలు పక్కన పెట్టి, పార్టీలకతీతంగా అందరం కలిసి అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రామచంద్రం, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్, ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి రఘురాములు, పిఎసిఎస్ చైర్మన్ కొండల్ రెడ్డి, ఆర్ ఐ యాదగిరి యాదవ్, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన తహసిల్దార్ చరణ్ సింగ్‌కు సన్మానం



నవతెలంగాణ-వెల్దుర్తి : మాసాయిపేట మండలంలో ఇటీవల బదిలీపై వచ్చిన తహసీల్దార్ చరణ్ సింగ్‌కు సోమవారం దళిత సంఘాల నాయకులు సన్మానించారు. నూతనంగా ఏర్పాటైన మాసాయిపేట్ మండలాన్ని రెవెన్యూ పరంగా అభివృద్ధి దిశగా తీసుకపోవడానికి తన వంతు కృషి చేస్తానని తహసీల్దార్ చరణ్ సింగ్ తెలిపారు. ప్రతివారికి అందుబాటులో ఉండి సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మాసయ్యపేట యాదగిరి మాదిగ మాజీ ఎంపీటీసీ పైతర అశోక్ పిఎసిఎస్ డైరెక్టర్ ఊదండపురం నర్సింలు అంబేద్కర్ సంఘ అధ్యక్షులు చిన్నరాం లక్ష్మణ్ వార్డ్ సభ్యులు రాము యాదవ సంఘం నాయకులు శంకర్ బాల పోచయ్య పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులను ప్రారంభించాలి



నవ తెలంగాణ- నిజాంపేట : మండల కేంద్రంలో చల్మెడ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి అనుకొని ఉన్న కట్టెల మిషిన్ నుంచి మంజీరా స్కూల్ వరకు డ్రైనేజీ పనులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు. డ్రైనేజీ లేకపోవడంతో మురికి నీరు రోడ్డుపై రావడంతో ప్రయాణికులు, ఆసుపత్రికి వచ్చే వచ్చే రోగులు ఇబ్బందులకు గురవుతున్నారని కాలనీవాసులు వాపోతున్నారు. ఈ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా లాంటి వ్యాధులు సోకే అవకాశం ఉందన్నారు. ఇకనైనా గ్రామపంచాయతీ పాలకవర్గం చొరవ చూపి అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు.

బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్ : శివంపేట మండల పరిధిలోని కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన రైతు నరేష్ ప్రమాదవశత్తు గాయపడి. కొంపల్లిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆస్పత్రికి వెళ్లి బాధితుడు నరేష్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. నరేష్‌కు మెరుగైన చికిత్స అందించాలని. ఎమ్మెల్యే మదన్ రెడ్డి డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ ఉన్నారు.

ఏడిఏగా పుణ్యవతి

నవతెలంగాణ-కౌడిపల్లి



కౌడిపల్లి వ్యవసాయ శాఖ ఏడిఏగా పుణ్యవతి బాధ్యతలు చేపట్టారు. గత కొంతకాలంగా హైదరాబాదులో విధులు నిర్వహించిన పుణ్యవతి బదిలీపై కౌడిపల్లికి వచ్చారు. ఆమె మాట్లాడుతూ రైతులు వేసిన పంటలను పరిశీలించి, వర్షాకాలంలో అధిక వర్షం నీటి నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీటి నిల్వ ఉంటే పంటలపై వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందన్నారు.

తౌర్యా నాయక్ కుటుంబానికి ఎస్పీ పరామర్శ



నవతెలంగాణ-నార్సింగి : వల్లూరు సమీపంలో జాతీయ రహదారి 44పై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన బీ.ఆర్.ఎస్ పార్టీ మాజీ నార్సింగి మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ, పీ.ఏ.సీ.ఎస్ మాజీ చైర్మన్ కేతావత్ తౌర్యా నాయక్ కుటుంబాన్ని ఎస్పీ హరి కిషన్ సింగ్ పరామర్శించారు. నార్సింగి మండలం పెద్ద తాండాలో గల తౌర్యా నాయక్ నివాసానికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్పీ హరి కిషన్ సింగ్ కీ.శే తౌర్యా నాయక్‌తో తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. హరి సింగ్ గతంలో చేగుంట ఎస్.ఐగా పని చేశారు. అప్పటి నుంచి వారి మధ్య రాజకీయ పరంగాగాని వ్యక్తిగతంగాగాని స్నేహ బంధం, కుటుంబ బంధంలా ఏర్పడింది. హరి కిషన్ సింగ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కటిక పేదరికం నుంచి స్వంతంగా కష్ట పడి పైకి వచ్చారని, అందరితో కలిసి పోయే గుణం వల్ల అందరి తలలో నాలుకగా ఉండేవాడన్నారు. విమర్శకులు లేని వ్యక్తి గా, అనతి కాలంలోనే మంచి వ్యక్తిగా, నేతగా ఎదిగారని, ఉన్నత శిఖరానికి చేరగానే ఇలా జరగడం తాను విస్మయం చెందానన్నారు. ఆయన అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ హరి కిషన్ సింగ్‌తో పాటు రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ బాలచందర్, చేగుంత మాజీ ఎంపీటీసీ కర్ణం పాండు వెంట ఉన్నారు.

రాష్ట్రంలోనే పారిశుద్ధ్య కార్మికులకు సముచిత స్థానం

మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పారిశుధ్య కార్మికులకు సంయుక్త స్థానాన్ని కల్పిస్తూ వారి సంక్షేమం కోసం పాటుపడుతున్నట్లు తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం వర్షాకాలం నేపథ్యంలో మున్సిపల్ కార్మికులందరికి సౌకర్యంగా ఉండేందుకు రైన్ కోట్స్ అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కూడా చేయని విధంగా పారిశుద్ధ్య కార్మికులకు అనేక సౌకర్యాలను కల్పించి ఆదుకుంటున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వాలలో వారిని గుర్తించిన దాఖలాలు లేవన్నారు. పారిశుద్ధ్య కార్మికులు మున్సిపల్‌లో పరిశుభ్రతను పాటిస్తూ మున్సిపల్‌కు మంచి పేరును తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మోహన్, కౌన్సిలర్ సత్య లింగం, మేనేజర్ రఘు వరన్ పాల్గొన్నారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





నవ తెలంగాణ-నర్సాపూర్

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి పార్టీ కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఎమ్మెల్యే మదన్ రెడ్డి పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, శివంపేట మండలం పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అశోక్ గౌడ్, రమణ గౌడ్, భోగచంద్రశేఖర్, హబీబ్ ఖాన్, పంబల్ల బిక్షపతి, సాగర్, కుమ్మరి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేటలో....

బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను. సోమవారం శివంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా శివంపేట ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి. కేటీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

తెలంగాణ రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను తూప్రాన్ మనోహరాబాద్ మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించారు. మనోహరాబాద్ మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేఖల శేఖర్ గౌడ్, నాయకులు పురం రవి ముదిరాజ్, వైస్ ఎంపీపీ విట్టల్ రెడ్డి రాష్ట్ర నాయకులు భాషా బోయిన చంద్రశేఖర్ ముదిరాజ్, రంగయ్య పల్లి సర్పంచ్ నాగభూషణం నాయకులు పంజాబీక్షపతి, రేఖల రమేష్ గౌడ్, శ్రీరామ్‌లతోపాటు అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్





బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం మెదక్ జిల్లాలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అత్యంత వైభవంగా నిర్వహించారు. మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు గంగాధర్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించి, అనంతరం క్యాంపు కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. అలాగే మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో ఛైర్మెన్ మైనంపల్లి రోహిత్ సౌజన్యంతో మెదక్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మెదక్ సీఎస్ఐ చర్చి, రామాలయం, మజీద్‌లలో సర్వమత ప్రార్ధనలు చేశారు. పట్టణంలోని పలు రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, భీమరి కిషోర్, జయరాజ్, సుంకయ్య, నాయకులు రాగి అశోక్, రాములు, సాయిరాం, దుర్గాప్రసాద్, మధుసూదన్ రావు, మోచి కిషన్, బానీ, మైనంపల్లి సోషల్ సర్వీస్ సభ్యులు బొజ్జ పవన్, అనిల్ కుమార్, సుభాష్ చంద్ర బోస్, పరుశురాం, తదితరులు పాల్గొన్నారు.

27న జీపీ కార్మికులతో కలెక్టరేట్ ముట్టడి



నవతెలంగాణ దుబ్బాక రూరల్

జీపీ కార్మికులతో కలిసి 27న నిర్వహించనున్న సిద్దిపేట జిల్లా కలెక్టర్ ముట్టడి విజయవంతం చేయాలని సీఐటీయూ మండల నాయకులు సాదిక్ పిలుపునిచ్చారు. దుబ్బాక మండలంలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం 19 రోజుకి చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటీయు మండల నాయకులు సాదిక్ మాట్లాడుతూ ప్రభుత్వం జీపీ కార్మికులు చేస్తున్న సమ్మెను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించి, వెంటెనే రాష్ట్ర ప్రభుత్వం వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే కార్మికులతో చర్చలకు జరిపి సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ప్రశాంత్, శ్రీను, రవి, శ్రీకాంత్, దుర్గవ్వ, ఎల్లవ్వ, బాబాయి, లచ్చవ్వ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె విరమించిన ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్లు



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

సిద్దిపేట డిపో పరిధిలో నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్న ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల సమ్మె సోమవారం విరమించారు. అద్దె బస్సు డ్రైవర్లతో యాజమాన్యం జరిపిన చర్చలు సఫలం కావడంతో సమ్మెను విరమించినట్లు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి, అద్దె బస్సు డ్రైవర్స్ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రవికుమార్ తెలిపారు. బస్సు డ్రైవర్లకు రూ.13 వేలు ఉన్న వేతనాన్ని రూ.15,500 పెంచుతున్నట్లు యాజమాన్యాలు ఒప్పుకున్నారని తెలిపారు. ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం పై తదుపరి చర్చలో మాట్లాడుతామని అన్నారు. యాజమాన్యం డ్రైవర్లకు మధ్య చర్చలు సఫలం కావడంలో కీలకపాత్ర పోషించిన డిపో మేనేజర్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అద్యయ బస్సు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ ,శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఖలీల్, సహాయ కార్యదర్శి లింగం ,కుమార్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నంగునూరులో ఆంధ్రా కూలీలు

- 20 రోజులుగా నాట్లు వేస్తూ ఉపాధి
- ఎకరా పొలానికి రూ.5,500
- కృష్ణా జిల్లా నుంచి వచ్చిన 30 మంది కూలీలు





నవతెలంగాణ-నంగునూరు

ఏపీలోని కృష్ణా జిల్లా నాగయలంక మండలం నాస్తికుంట గ్రామానికి చెందిన 30 మంది కూలీలు తెలంగాణ రాష్ట్రం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలానికి వలస వచ్చారు. ఆడ, మగ కూలీలు రెండు బ్యాచ్లుగా ఏర్పడి నంగునూరు ప్రాంతానికి వచ్చి వ్యవసాయ పనులు చేస్తూ ఉపాధి పొందుతున్నారు. 20 రోజులుగా మండల కేంద్రమైన నంగునూరులో నాట్లు వేస్తూ, వివిధ వ్యవసాయపనులు చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం నీటి సౌకర్యం, విద్యుత్, అందుబాటులో ఎరువులు, విత్తనాలు, మౌలిక వసతులు కల్పిస్తూ వలసలకు అడ్డు కట్ట వేస్తున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్న సమయంలో ఉపాధి కోసం దుబాయి, ముంబాయి, బీవండీలకు వలసవెళ్లిన సిద్దిపేట ప్రజలు ఇప్పుడు ఇతర రాష్ట్రాల కూలీలకు పని కల్పిస్తూ భోజనం పెట్టి నంగునూరు చెందిన వెంకయ్యగారి ధర్మారెడ్డి ఆశ్రయం ఇస్తున్నారు. ఇక్కడ పని దొరుకుతుండటంతో కూలీలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

వ్యవసాయంపై ఆధారపడే వారే ఎక్కువ

రాష్ట్రంలో వ్యవసాయపై ఆధారపడి జీవించేవారే ఎక్కువ. దీనిని గుర్తించి సీఎం కేసీఆర్ వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడంతో వ్యవసాయం పండుగలా మారింది. నాణ్యమైన విత్తనాలు, ఉచిత కరెంటు సరఫరా చేస్తుండటంతో సిద్దిపేట నియోజకవర్గంలో సాగు విస్తీర్ణం అధికంగా పెరిగింది. దీంతో కూలీల కొరత ఏర్పడటంతో తెలు సుకున్న పొరుగు రాష్ట్రాల కూలీలు తెలంగాణకు వచ్చి వ్యవ సాయ పనులు చేస్తూ ఉపాధి పొందుతున్నారు. మండలంలోని నంగునూరు గ్రామంలో వ్యవసాయ పనుల కోసం ఆంధ్రా నుండి ఇక్కడికి వచ్చామని కూలీలు తెలిపారు. నాట్ల సమయం కావడంతో ఎకరాకు రూ.5,500 తీసుకొని ఉదయం 6 నుంచి సాయంత్రం 6గంటల వరకు నాట్లు వేస్తున్నారు. రూ.150 తీసుకొని బస్తా యూరియాను నారుమడిలో చల్లుతున్నారు. 20 రోజుల కిందట ఇక్కడకు వచ్చిన కూలీలు ఖాతా, కొండంరాజ్ పల్లి, ఘనపూర్, అక్కెనపల్లి, నంగునూరు, సిద్దన్నపేట తదితర గ్రామాల్లో సైతం నాట్లు వేయించారు. మరో రెండు బ్యాచ్ల కూలీలు నంగునూరు మండలంలోని నంగునూరు,ఘనపూర్, అక్కెనపల్లి, సిద్దన్నపేట తదితర ప్రాంతాలకు వెళ్లి గ్రామాల్లో నాట్లు వేస్తున్నారు.

తీరిన కూలీల కొరత



నాట్ల సమయం కావడంతో కూలీ రేట్లు విపరీతంగా పెరి గాయి. స్థానిక కూలీలు ఎకరం నాటు వేయడానికి రూ.7,000 డిమాండ్ చేయడంతోపాటు యజమానే నారును మడి నుంచి తీసుకొచ్చి కూలీలకు పంచాల్సి వస్తు న్నది. ఆంధ్రా కూలీలు అయితే రూ.5,500లతో నారు తీసు కువచ్చి నాట్లు వేస్తుండటంతో రైతన్నలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఏపీకి చెందిన కూలీలు సీజన్ సమయంలో రావడంతో కూలీల సమస్య తీరిందని పలువురు రైతులు చెబుతున్నారు.

- కట్కూరి భూపాల్ రెడ్డి, రైతు

చేతినిండా పని దొరుకుతున్నది

చేతి నిండా పని దొరుకు తున్నది. గతంలో చెన్నై, కాకినాడ, చిల కలూరిపేట తదితర వ్యవసాయ పనులు చేసేవాళ్లం. అక్కడ ఎకరం నాటు వేస్తే రూ.4,500 వచ్చేవి. ఇక్కడ రూ.5,500 వస్తున్నాయి. చెన్నై, కాకినాడ, చిలుకూరిపేట ప్రాంతాల్లో అక్టోబర్లో నాట్లు పడుతాయి. ఇక్కడ పనులు పూర్తి చేసుకొని అక్కడికి వెళ్తాం. సీఎం కేసీఆర్ వచ్చినాక చెరువులు, బోర్లలో నీళ్ల ఉండటంతో రెండు పంటలు పండుతున్నాయి. ప్రతి ఏడాది ఇక్కడి వచ్చి కూలీ పనులు చేసుకుంటూ ఉపాధి పొందుతున్నాం.

- మహిళా కూలీ, కృష్ణా జిల్లా

బాల్యంలోనే జీవిత లక్ష్యాన్ని ఎంచుకోవాలి





నవతెలంగాణ-మర్కుక్

విద్యార్థులు బాల్యంలోనే జీవిత లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యం వైపు పయనించాలని బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, ఎంపీపీ పాం డుగౌడ్, వైఎస్ ఎంపీపీ మంద బాల్‌రెడ్డి, జెడ్పిటిసి మంగ మ్మ రామచంద్రం అన్నారు. సోమవారం ఐటీ శాఖ మంత్రి కెటిఆర్ జన్మదినం సందర్భంగా మర్కుక్ మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చదువుతున్న 240 మంది విద్యార్థులుకు స్పోర్ట్స్ డ్రెస్, సీసీ కెమెరాలు వైస్ ఎంపీపీ మంద బాల్‌రెడ్డి, ఎంపీటీసిల ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, గంగాపూర్-యూసుప్ ఖాన్‌పల్లి సర్పంచ్ గడ్డం ప్రసాద్‌తో కలిసి అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, దాతలు అంది స్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకొని క్రమశిక్షణతో చదివితే విద్యార్థులు సత్ఫలితాలను సాధించొచ్చన్నారు. విద్యార్థి దశ నుండే మంచి నైపుణ్యం అలవర్చుకోవాలన్నారు. తల్లిదండ్రులకు విద్య నేర్పిన గురువులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం కేక్ కట్ చేసి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వీట్లను పంపిణీ చేశారు. అంతకుముందు పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. కార్యక్రమంలో సర్పంచులు గాజె నర్సింలు, గాయత్రి బాల నర్సయ్య, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబు యాదవ్, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య, బీఆర్ఎస్ నాయకులు అలేటి సంతోష్ రెడ్డి, అజయ్ రెడ్డి, సాయిని మహేష్, సంతోష్, నాగిరెడ్డి, పాపొల్ల రాజు, కృష్ణ, మ్యాకల శ్రీను, ప్రవీణ్, సాయిగౌడ్, శ్రీకాంత్, నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి, మహిళ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులున్నారు.

పంటల పరిశీల



నవ తెలంగాణ - దౌల్తాబాద్

రైతులు సాగుచేసిన పంటలను పరిశీలించామని సిద్దిపేట జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ తెలిపారు. దౌల్తాబాద్ మండలంలోని ఇందుప్రియల్ గ్రామంలో అన్నదాతలు సాగుచేసిన వరి, మక్క జొన్న, పత్తి పంటలు, దెబ్బతిన్న పొలాలను సోమవారం పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాల వలన పంట పొలాల్లో నిలిచిన నీటిని తొలగించాలన్నారు. అధిక వర్షాలు, అధిక తేమ వాతావరణం వలన పత్తి పంటపై తెగులు సోకే అవకాశం ఉందన్నారు. ఈలాంటి సమయంలో కపార్ ఆక్సీ క్లోరైడ్ మందును లీటర్ నీటిలో మూడు గ్రాములు కలిపి పిచికారి చేసుకోవాలి సూచించారు.వర్షాలు తగ్గిన పిదప ఎకరానికి 30 కిలోల యూరియా 10 కిలోల పొటాష్ ఎరువు వేసుకోవాలి తెలిపారు.నీరు ఎక్కువ వుండి ఎరువులు వేయలేని పరిస్తితుల్లో ఎన్ పి కే 19:19:19 లేదా 13:0:45 లీటర్ నీటికి 5 గ్రాములు కలిపి పత్తి పై పిచికారి చేయాలి. తర్వాత అంతరకృషి చేపట్టాలి. వరిలో కలుపు నివారకు వరి నాటిన 3 రోజుల్లో ప్రిటిలాక్లోర్ 500 ఎం ఎల్ ను 10 కిలోల ఇసుకలో కలిపి చల్లు కోవాలి. చల్లుకునేటప్పుడు పొలంలో నీరు అధికంగా ఉంచకూడదన్నారు. మరింత సమాచారం కోసం మా సిబ్బంది అందుబాటులో ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మండల వ్యవసయాధికారి గోవిందరాజులు , ఏఈఓ మాధవి తోపాటు రైతులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి చాట్లపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు

మంత్రి హరీష్ రావు సమక్షంలో చేరిక



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 100 మంది కార్యకర్తలు, మహిళలు సోమవారం గ్రామ సర్పంచ్ నరేష్ గుప్త, కొండపోచమ్మ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు సమక్షంలో కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి హరీష్ రావు గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాల వల్లనే ప్రతి పక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ లోకి వస్తున్నారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ సంక్షేమమే లక్ష్యంగా ముందుకు పోతున్నారని, పల్లెలను పట్టణాలుగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్‌లోకి భారీగా వలసలు ఉంటాయన్నారు.

శభాష్ సర్పంచ్

చాట్లపల్లి సర్పంచ్ నరేష్ గుప్త గ్రామ అభివృద్ధిలో చక్కగా పని చేస్తున్నారని, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని, బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి సైనికులా పని చేస్తున్నారడని మంత్రి హరీష్ రావు సర్పంచ్ నరేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. సర్పంచ్ నరేష్‌కు రానున్న రోజులలో మంచి భవిష్యత్ ఉందని ప్రశంసించారు. కార్యక్రమంలో మండల ఎంపిటిసి ల ఫోరమ్ మండల అధ్యక్షులు కావ్య దర్గయ్య, కోఆప్షన్ ఆప్షన్ సభ్యుడు ఏక్బాల్, ఇటిక్యాల సర్పంచ్ చంద్రశేఖర్ గుప్త, ఉప సర్పంచ్ అజాం, నాయకులు దేశిరెడ్డి, ఖదీర్, ఆంజి, అశోక్, తిరుపతి, అనిల్, నరేష్, కనకయ్య, శ్రీను, నర్సయ్య, రమేష్, సుమన్, కృష్ణ, వెంకటేష్, బాలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ములుగు మండల యాదవ సంఘం అధ్యక్షుడిగా ఐలేష్



నవ తెలంగాణ ములుగు

యాదవ కులబాంధువుల ఐక్యతకు ఎల్లవేళలా కృషి చేస్తానని యాంజల ఐలేష్ యాదవ్ అన్నారు. సోమవారం గజ్వేల్లో నిర్వహించిన అఖిల భారత యాదవ మహాసభలో ములుగు మండలం బహిలంపూర్‌కు చెందిన యాంజల ఐలేష్ యాదవ్‌ను యాదవులంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు మామిండ్ల ఐలయ్య యాదవ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఉపాధ్యాయుడుగా చీర్ల రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి పల్లె స్వామి యాదవ్, యువజన విభాగం అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఐలేష్‌యాదవ్ మాట్లాడుతూ యాదవుల ఐక్యతకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాతుకుల వెంకటేశం,జిల్లా ఉపాధ్యక్షుడు ఐతం రాజు,యూత్ అధ్యక్షుడు బొల్లు రాము,జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేశం,జిల్లా కార్యదర్శి బూరం గణేష్ యాదవ్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పయ్యావుల రాములు, వాగునూతి సర్పంచ్ వెంకటేష్ యాదవ్, వేములగట్టు సర్పంచ్ ఎల్లం, చేర్లఎంకిరెడ్డిపల్లి సర్పంచ్ నర్సింలు యాదవ్, రాయవరం మాజీ సర్పంచ్ గణేష్,జిల్లా జనరల్ సెక్రెటరీ ఉపాధ్యక్షుడు కాటకం రాజు యాదవ్, నర్సింలు యాదవ్,తూమ్కుంట రాంచందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మర్యాదపూర్వకంగా ఆర్డీఓను కలిసిన రేషన్‌డీలర్లు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ఇటీవల పదోన్నతిపై గజ్వేల్ ఆర్డీవోగా వచ్చిన బన్సీలాల్‌ను గజ్వేల్ డివిజన్ రేషన్ డీలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం గజ్వేల్ సమీకృత భవనంలో ఆయనకు డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ అజీజ్ ప్రధాన కార్యదర్శి చెక్కల రమేష్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు అనంతరం. ఈ సందర్భంగా రేషన్ డీలర్ ఆర్డిఓ తో మాట్లాడుతూ రేషన్ డీలర్ల సమస్యలను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. గజ్వేల్ బియ్యం గోదాం పాయింట్ నుండి రేషన్ షాపులకు ప్రతినెల లేటుగా బియ్యం రావడం వల్ల ప్రజలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. ఈ విషయాన్ని పలుమార్లు డిసీఎస్ఓ అధికారి, రాష్ట్ర నాయకుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకుండా పోతుందన్నారు. గ్రామంలో లబ్దిదారులు రేషన్ డీలర్లతో ఘర్షణకు దిగే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆర్డీవో స్పందిస్తూ ఈ సమస్యలపై అధికారులతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వర్షాల కారణంగా ప్రజా పంపిణీ వ్యవస్థలో అంతరాయం కలగడం సహజమేనన్నారు. ప్రజలు సమన్వయంతో ఓపికతో వేచి ఉండాలని ఆయన కోరారు. అధికారులు రేషన్ డీలర్లు ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రజలకు ఇబ్బందులు అయ్యే పనులు చేయడం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ సంఘం నాయకులు వజీర్ ఖాన్, కుమారస్వామి, నరసింహ రాజు, మురళి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

అఖిలభారత యాదవుల మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

యాదవుల అభ్యున్నతి కోసం అఖిలభారత యాదవుల సంఘం పని చేస్తుందని సంఘం జిల్లా అధ్యక్షులు మామిండ్ల ఐలయ్య యాదవ్ అన్నారు. సోమవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గంలో మండల కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో యాదవులకు సముచిత స్థానం కల్పించిన ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. రాబోయే రోజుల్లో యాదవులకు ఉన్నత పదవులు ఎవరైతే కల్పిస్తారో వారికే తమ సపోర్ట్ ఉంటుందన్నారు. యాదవుల అభ్యున్నతి కోసం ప్రతి యాదవ కులస్తులు ఏకధాటిపై పనిచేయాలని పిలుపునిచ్చారు. యాదవులు అంటేనే నమ్మకానికి మారుపేరుగా నడుస్తున్న కాలంలో ఏ ఒక్కరు కక్షపూరితంగా వ్యవహరించకూడదన్నారు. ఇటీవల గజ్వేల్ లో ఏర్పాటుచేసిన కమిటీలు నిజం కావని వాటిని ఎవరు నమ్మవలసిన అవసరం లేదన్నారు. కమిటీ అనేది జిల్లా ఆధ్వర్యంలో జరుగుతుందని మండల ఆధ్వర్యంలో మండల కమిటీలు నిర్వహించే ప్రసక్తి లేదని గుర్తు చేశారు. గజ్వేల్, మండల అధ్యక్షులుగా కోనమైన కన్న యాదవ్, ములుగు మండల అధ్యక్షులుగా ఎంజాల ఐలయ్య యాదవ్, ఆర్ అండ్ ఆర్, ఉమేష్ యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా రాజు యాదవ్,కొమ్ము నర్సింలు, రాజు యాదవ్ మండలాల కమిటీలను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు రమేష్, మనోహర యాదవ్, కరుణాకర్, ఆంజనేయులు, బాలు యాదవ్, కరుణాకర్ యాదవ్, బాలు యాదవ్, మధు, జక్కుల స్వామి, రమేష్, పత్తి వెంకటేష్, శ్రీశైలం, గణేష్, గంగయ్య, సిద్దిపేట ఎల్లం, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటమి తప్పదు

గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నక్క రాములు



నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటమి ఖాయమని గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో బలపడుతుం దని చెప్పారు. గజ్వేల్ ఎమ్మెల్యేగా మరోసారి నర్సారెడ్డి విజయం సాధిస్తారన్నారు. గజ్వేల్ నుండి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని ముఖ్యమంత్రి హోదాలో గజ్వేల్ మున్సిపాలిటీకి ఐదువేల డబుల్ బెడ్ రూములు ఇస్తానని ఇచ్చిన హామీ 9 ఏండ్లయినా నెరవేర్చలేదన్నారు. పెద్ద పెద్ద బంగ్లాలు రోడ్లు నిర్మిస్తే సామాన్య ప్రజలు అభివృద్ధి జరిగినట్ట అని ఆయన ప్రశ్నించారు. తన మాయమాటలతో రెండు సార్లు మోసం చేసిన కేసీఆర్ మూడవసారి మోసపోయే స్థితిలో లేరన్నారు. ఇంద్రపార్క్ నుండి కోట మైసమ్మ వరకు ఏర్పాటు చేయాల్సిన రోడ్డు నిర్మాణాన్ని పట్టించుకోవడం లేదన్నారు. ఏడు సంవత్సరాల క్రితం కిలోమీటర్ రోడ్డు పూర్తి కావడం లేదు అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెడితే అభివృద్ధి జరిగేదని ఆయన అన్నారు. గజ్వేల్ మీద సవతి ప్రేమ చూపిస్తున్నారని పేర్కొన్నారు.

ఉమ్మడి పౌరస్మృతితోనే అందరికీ సమన్యాయం

బీజేపీ జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి



నవ తెలంగాణ - సిద్దిపేట

దేశంలో ప్రతి ఒక్కరికి వర్తించేలా ఉమ్మడి చట్టాలు ఉండాల్సిందేనని, ఉమ్మడి పౌరస్మృతితోనే అందరికీ సమన్యాయం లభిస్తుందని భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి అన్నారు. యూనిఫామ్ సివిల్ కోడ్‌కు మద్దతుగా సోమవారం సిద్దిపేటలో హైస్కూల్ నుండి విక్టరీ టాకీస్, గాంధీ, సుభాష్ రోడ్డు మీదుగా పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయులందరూ ఒకటేనని, అందరికీ ఒకే చట్టం ఉండాలని అన్నారు. వ్యక్తిగత చట్టాల స్థానంలో 44 వ అధికరణ రూపంలో ఉమ్మడి పౌరస్మృతిని ప్రజలు ప్రభుత్వాలు సాధించుకోవాలని ఆదేశ సూత్రాల్లో ప్రస్తావించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో జన్ సమాధన్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్ రావు, నాయకులు వంగ రామచంద్రా రెడ్డి, పత్రి శ్రీనివాస్, ఉపేందర్ రావు, ఉడుత మల్లేశం, వేణు గోపాల్, శివకుమార్, భోగి శ్రీనివాస్, నర్సింహారెడ్డి, నరేష్, అరుణ, సుగుణ, వెంకట్, శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి గజ్వేల్ నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక



నవ తెలంగాణ- గజ్వేల్ : ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం ఆదేశాల మేరకు సోమవారం గజ్వేల్ పట్టణంలో మెదక్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పిన్నింటి దాసు ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గ ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులుగా బచ్చలి బాబు (బైండ్ల), ఉపాధ్యక్షులుగా పిలిట్ల నర్సింలు (చిందు), ప్రధాన కార్యదర్శి దుంపల సత్య లింగం (మాల జంగం), కోశాధికారి బైరి రవి (మోచి), కార్యదర్శి గా దర్శనం మల్లేశం (మాస్టిన్), కార్యవర్గ సభ్యులుగా బచ్చలి సాయిలు, చంటి, కాశి, లింగం, కుమర్ స్వామి పి వెంకటి,బిక్షపతి, ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమనికి గౌరవ అతిథులుగా ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కొండ్లపు ప్రభాకర్ మోచి, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బుడాల సత్యరాజు మాలజంగం, కోశాధికారి బైరి ప్రభాకర్ మోచి, ఉపాధ్యక్షులు ఏర్పుల నాగరాజు మాలజంగం, బైండ్ల మల్లేశం సమక్షంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు.

పాల్ సెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి



నవ తెలంగాణ దౌల్తాబాద్

పాలిటెక్నిక్‌లో ఖాళీగా ఉన్న సీట్లను సద్వినియోగం చేసుకోవాలి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు ఇప్ప లక్ష్మి అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలోని బాడంగిపేట్‌లో గల ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో కౌన్సిల్ ద్వారా స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని, ఈ అవకాశాన్ని విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జూలై 25 నుండి 27 సాయంత్రం 4 గంటలలోపు దరఖాస్తులు కళాశాలలో అందజేయాలని సూచించారు. జూలై 28వ తేదీన సీట్లను ఎంపిక చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

వీధులన్నీ శుభ్రం చేసుకోవాలి

ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో వీధులను శుభ్రం చేసుకోవాలని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. సోమవారం గజ్వేల్ స్పెషల్ అధికారి ముత్యం రెడ్డితో కలిసి గజ్వేల్ మున్సిపల్ పరిధిలో పలు వీధులను సందర్శించి చెత్తాచెదారాన్ని చేతులతో తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిని శుభ్రం చేసుకోవాలని అదేవిధంగా మనం నివసిస్తున్న పరిసరాలు కూడా పరిశుభ్రత ఉంచుకోవాలని వారు సూచించారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్ రావు, మంత్రి కేటీఆర్ కృషితో గజ్వేల్ మున్సిపల్ అన్ని రంగాల అభివృద్ధి చెందుతుందని వారు పేర్కొన్నారు. మున్సిపల్ కార్మికులే పూర్తిస్థాయిలో శుద్ధి చేయాలని లేదని ప్రజలు ఒక రోజు కేటాయించి వారు నివసిస్తున్న ఇల్లులతోపాటు చుట్టూ ఉన్న ప్రాంతాన్ని శుభ్రం చేసుకోవాలని వారు కోరారు. మంత్రి హరీష్ రావు నేతృత్వంలో ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో విజయవంతం చేస్తూ ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విద్యాధర్, వైస్ చైర్మన్ జాకీర్, జెడ్పిటిసి మల్లేశం, సభ్యులు చందు, భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, పార్టీ నాయకులు బెండ మధు, నవాజ్, వినయ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన మండల బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-చేర్యాల

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామా రావు పుట్టినరోజు సందర్భంగా సోమవారం జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ చేర్యాల మండల అధ్యక్షులు అనంతుల మల్లేశం, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడికొండ సదానందం,బీఆర్ఎస్ వీరన్నపేట గ్రామ అధ్యక్షులు అరిగె కనకయ్య, యువజన సంఘం మండల నాయకులు గర్నెపల్లి పరశురాములు, నీరటి వినయ్, గుజ్జ రవి తదితరులు రక్తదానం చేశారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి



నవ తెలంగాణ మిరు దొడ్డి

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాజేశం అన్నారు. దుబ్బాక నియోజక వర్గంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు పొందుతుం దని ధీమా వ్యక్తం చేశారు. మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజేశం ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామ అధ్యక్షుడిగా రాజు, ఉపాధ్యక్షుడిగా నరసింహులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడికి నియామక పత్రాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దుబ్బాక నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేయడం జరిగింది తప్ప ఎక్కడ అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని విమర్శించారు. రాబోయే రోజుల్లో దుబ్బాక నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు మాయమాటలతో మోసం చేస్తున్న బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులకు నియోజకవర్గ ప్రజలు బుద్ధి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షద్, గుట్టల్ పలువురు పాల్గొన్నారు.

కేటీఆర్‌తోనే ఐటీ, ఇండస్ట్రీ రంగాలు అభివృద్ధి



నవతెలంగాణ -దుబ్బాక

దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రం ప్రపంచంతో పోటీ పడుతుందని, ఆ దిశగా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ శ్రమిస్తున్నాడని, కేటీఆర్ తోనే ఐటీ, ఇండస్ట్రీ రంగాలు అభివృద్ధి చెందాయని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. గత పదేళ్లలో హైదరాబాద్ లో విస్తృతంగా ఐటి, ఇండస్ట్రీ కారిడార్లను ఏర్పాటు చేసిన ఘనత మంత్రి కేటీఆర్ దేనన్నారు. రాష్ట్ర ఐటీ మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా సోమవారం దుబ్బాక పురపాలక సంఘ కార్యాలయం వద్ద ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ వనిత భూమిరెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. వైస్ చైర్‌పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్, కౌన్సిలర్లు,కో-ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి, జెడ్పిటిసి కడ్తాల రవీందర్ రెడ్డి,బిఆర్ఎస్ దుబ్బాక మండలాధ్యక్షుడు బాణాల శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ మహమ్మద్ ఖలీల్ పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ విశ్వవిద్యాలయం ఆంధ్ర మహిళ సభ ఆర్ట్స్ అండ్ కాలేజీ మధ్య ఒప్పందం



నవతెలంగాణ ములుగు

కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ హైదరాబాద్ మధ్య ఒప్పందం చేస్తున్నామని కొండా లక్ష్మణ్ ఉపకులపతి డాక్టర్ బి నీరజ తెలిపారు. ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశం ఆంధ్ర మహిళా సభ అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు విశ్వవిద్యాలయం సర్టిఫికేషన్ కోర్సును నిర్వహించడం, సాంకేతిక మార్గదర్శకత్వం అందించడం అని తెలిపారు. కార్యక్రమములో డా.బి.నీరజ ప్రభాకర్, వైస్ ఛాన్సలర్, యూనివర్సిటీ అధికారులు డాక్టర్ ఏ. భగవాన్, డాక్టర్ ఏ. కిరణ్ కుమార్, డాక్టర్ నటరాజన్ శ్రీనివాసన్, డి. విజయ, తదితరులు పాల్గొన్నారు

కమ్యూనిటీ కంపోస్టర్ ప్రారంభం



నవ తెలంగాణ - సిద్దిపేట

రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరిశ్ రావు క్యాంపు కార్యాలయంలో సోమవారం క మ్యూనిటీ కంపోస్టర్‌ను ము న్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు ప్రారంభించారు. మంత్రి ఓఎస్డీ బాలరాజు,జిల్లా వైద్యాధికారి డా.కాశినాథ్, పర్యావరణ ప్రేమికు లు డా. స్వామి, డా. శాంతి, బి ఆర్ ఎస్ నాయకులు నాగరాజు, రాజయ్య రవితేజ,సానిటరీ ఇన్స్పెక్టర్ మాధవి పాల్గొన్నారు.

రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ



నవతెలంగాణ-చేర్యాల

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీ రామారావు పుట్టినరోజును పురస్కరించుకొని సోమవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూప-శ్రీధర్ రెడ్డి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు ఆడెపు నరేందర్, పచ్చి మడ్ల సతీష్ గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వరరావు, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ పచ్చిమడ్ల సిద్ధిరాములు గౌడ్, అధికార ప్రతినిధి మంచాల కొండయ్య, చింతల పరశురాములు, యూత్ పట్టణ అధ్యక్షుడు యాట బిక్షపతి, బి రెడ్డి ఇన్నారెడ్డి,నీరటి ఎల్లయ్య పాల్గొన్నారు.



అంగరంగ వైభవంగా పోచమ్మ తల్లికి బోనాలు

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని అన్నారం గ్రామంలో ఆదివారం పోచమ్మ అమ్మవారికి గ్రామ ప్రజలు అంగరంగా వైభవంగా బోనాలను సమర్పించుకున్నారు. అమ్మవారిని దర్శించుకొనుటకు పటాన్చె రువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్‌లు ఆయా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అమ్మవారికి తొట్టెల పలహారం బండ్లు, బోనాలను సమర్పించుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేడిపల్లి మురళి మాట్లాడుతూ.. పాలకవర్గం సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తావివ్వకుండా పనిచేసిన పోలీస్ శాఖతోపాటు పంచాయతీ పాలకవర్గం సభ్యులకు, సిబ్బందికి ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కుమార్ గౌడ్, తుపాకుల రాజు, ఆలేటి రుక్మారెడ్డి, జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-జోగిపేట

వీఆర్ఏలను క్రమబద్ధీకరణ చేస్తూ జీవో జారీ చేయడం పట్ల సోమవారం జోగిపేట పట్టణం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వీఆర్ఏలు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా వీఆర్ఏలు పడుతున్న సమస్యలను గుర్తించిన సీఎం కేసీఆర్ క్రమబద్ధీకరణ చేస్తూ సమస్యల పరిష్కారానికి మార్గం చూపడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశాం ు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర సెక్రటరీ బైండ్ల రమేష్, సభ్యులు బాలయ్య, మహేశ్వరి, బిక్షపతి, లక్ష్మి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



సదాశివపేట : పే స్కేల్ పెంపు జీవో జారీ చేసినందున సదాశివపేట తహసీల్దార్ కార్యాలయంలోని వీఆర్ఏలు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షుడు చాపల రాజు, ఉపాధ్యక్షుడు రవికాంత్, కార్యదర్శి మోసిన్, ట్రెజరర్ శివరాజ్, మరియు సంజీవులు, దుర్గయ్య, శశాంక్, నిరోషా, ప్రభావతి, శోభ, అనిత, రత్నమాల, అంబిక, యశోద, తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



నవతెలగాణ-మనూర్

మనూర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై అంబర్యాను మండల కాంగ్రెస్ నేతలు సోమవారం ఘనంగా సన్మానించారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు రాఘవాచారి, సుభాష్ రావు పాటిల్, పురంజన్ సాగర్ తదితులున్నారు.

నాణ్యత లేకుండా రోడ్ల నిర్మాణం

నవతెలంగాణ-గుమ్మడిదల



నాణ్యత లేకుండా రోడ్ల నిర్మాణం చేపట్టడంతోనే.. వర్షానికి రోడ్లన్ని దెబ్బతిని అంతరాయం కలుగుతున్నదని మండల కాంగ్రెస్ యువ నాయకుడు ఇప్ప రాంరెడ్డి ఆరోపించారు. వారం రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు గుమ్మడిదల నుంచి కానుకుంట డబల్ రోడ్డు రహదారి నిర్మాణ పనుల్లో అంతరాయం ఏర్పడిందన్నారు. నాణ్యతా లోపంతోనే రోడ్డు దెబ్బతిని ఈ అంతరాయం ఏర్పడిందన్నారు. రోడ్ల రవాణా సంస్థ అధికారులు నిర్మాణం పనులను పరిశీలించకపోవడంతోనే నాణ్యత లోపం పనులు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ రోడ్డు రవాణా సంస్థ అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకొని రోడ్డు నిర్మాణం పనులు శాస్వతంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లు దెబ్బతినడంతో గుమ్మడిదల నుండి కానుకుంట రోడ్డు గుండా వెళ్లే ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ఎమ్మెల్యే జీఎంఆర్‌తోనే గ్రామాలభివృద్ధి

నవతెలంగాణ-గుమ్మడిదల



సీఎం కేసీఆర్ సారథ్యంలో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మండలంలోని ప్రతీ గ్రామానికి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరవేసి.. అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని బీఆర్ఎస్ మండల నాయకులు అన్నారు. గుమ్మడిదల పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. మండలంలో ఏ గ్రామంలోనైనా సమస్యలు వచ్చినప్పుడు.. ఏ ఒక్క బీజేపీ నాయకులైనా పరిష్కరించారా అని ప్రశ్నించారు. జెడ్పీటీసీ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలతో గ్రామాలభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని కించపరిచే విధంగా మాట్లాడడం సరికాదన్నారు. విమర్శించే వారికి చిత్తశుద్ధి ఉంటే మండలంలో ఏ గ్రామంలోనైనా ప్రజల సమస్యలను పరిష్కరించారో చెప్పాలన్నారు. గుమ్మడిదల నుంచి కానుకుంట గ్రామం వరకు డబల్ రోడ్డు పనుల నిర్మాణానికి ప్రభుత్వ నిధులుతో పాటు తన సొంత నిధులు వెచ్చించి ఎమ్మెల్యే రోడ్డు పనులు చేయిస్తున్నారన్నారు. వర్షాలతో రోడ్డు పనులు కొంత ఆలస్యం జరగడ ం వాస్తవమేనని.. వర్షాల అనంతరం రోడ్డు పనులు శరవేగంగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు షేక్ హుస్సేన్, సర్పంచులు చిమ్ముల నరసింహారెడ్డి, శంకర్, హనుమంత రెడ్డి, రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, నరేందర్ రెడ్డి, నక్క వెంకటేష్ గౌడ్, రాజు, కొత్తపల్లి మల్లేష్ గౌడ్, మేడిపల్లి మురళి, సంఘం శేఖర్ గౌడ్, రుక్మారెడ్డి, శ్రీనివాస్, ఆంజనేయులు యాదవ్, సత్యనారాయణ, భాస్కర్ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాల్టీ వర్కర్స్‌కి రెయిన్ కోట్స్ ఇవ్వాలి



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపాల్టీలో పనిచేస్తున్న వర్కర్స్ అందరికీ రెయిన్ కోట్స్ ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి. నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం అమీన్‌పూర్ మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డికి తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రస్తుతం వర్షాకాలం సీజన్ కావడంతో.. అమీన్‌పూర్ మున్సిపల్ వర్కర్స్ అందరికీ నాణ్యమైన రెయిన్ కోట్ లు ఇవ్వాలన్నారు. 280 మంది ఎలక్ట్రీషియన్, వాటర్మెన్, శానిటరీ, డ్రైవర్స్ ఇతర సిబ్బంది మున్సిపల్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. గత వారంలో ఇచ్చిన రెయిన్ కోట్‌లు పూర్తిగా చినిగిపోతున్నాయని.. వాటిని వేసుకొని పనిచేస్తుంటే నీరు లోపలికి వచ్చి, తడిసి పోతున్నాయన్నారు. నాణ్య మైన రెయిన్‌కోట్స్ అందరికీ ఇవ్వాలన్నారు. సబ్బులు, చెప్పుల జతలు సమయానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మే నెల నుండి రావాల్సిన వేయి రూపాయల వేతనం అందరికీ కలిపి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జయరామ్, ఆనంద్, ప్రభు, శ్రీనివాస్, శంకరయ్య, పెంటయ్య, స్వామి, ప్రవీణ్ పాల్గొన్నారు.

స్కూల్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

- మరొకరికి గాయాలు

నవతెలంగాణ-పటాన్‌చెరు



ఓ ప్రయివేటు స్కూల్ బస్సు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందగా.. మరొకరికి గాయాలైన ఘటన పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రంలోని చంబోల్ గ్రామానికి చెందిన వడ్డే నగేష్(35) గత కొన్నాళ్ల క్రితం బతుకుదెరువు కోసం కుటుంబంతో వచ్చి మండలంలోని ఇంద్రేశం సిటిజన్ కాలంలో నివాసం ఉంటూ.. టిప్పర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కాగా సోమవారం సాయంత్రం నాలుగు గంటల సమయ ంలో మండలంలోని ఇంద్రేశం నుంచి స్నేహితునితో కలిసి బైక్‌పై రామేశ్వరం వెళ్తున్నాడు. అయితే అమీన్పూర్ మండలం కిష్టారెడ్డిపేట శివారులో గల సిల్వర్ వోక్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన బస్సు విద్యార్థులను వదిలేసి తిరిగి వెళుతుండగా.. వెనకాల నుంచి వేగంగా వారి బైక్‌ను ఢీకొట్టింది. బస్సు ముందల టైరు నగేష్‌పై నుంచి వెళ్లడం తో అక్కడికక్కడే మృతి చెందగా.. అతని స్నేహితుడికి గాయాలు అవ్వగా పట్టణంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అర్హులందరికీ 'డబుల్' ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే ఇవ్వాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు యం.నరేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి పిలుపుమేరకు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని కలెక్టర్ కార్యాలయం ఎదురుగా నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ .. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణమైన డబల్ బెడ్ రూమ్‌లను వెంటనే నిరుపేదలైన అర్హులందరికీ వెంటనే కేటాయించాలన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి హరీశ్‌రావు ఉమ్మడిమెదక్ జిల్లాలో పది అసెంబ్లీలలో ఏ అసెంబ్లీకి ఎన్ని డబల్ బెడ్‌రూంలు ఇచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు పి. బాబు మోహన్, మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి అధికార ప్రతినిధి సంగప్ప, జిల్లా ఇంచార్జ్ జయశ్రీ, సహించార్జ్ అటూరి రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు దేశ్ పాండే, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్, ఆదెల్లి రవీందర్, గోదావరి అంజిరెడ్డి, ఎడ్ల రమేష్, రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్, తదితరులు పాల్గొన్నారు



మృతుల కుటుంబాలకు కేఎస్‌జీ పరామర్శ

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని దాచారం గ్రామానికి చెందిన వీరేష్ తల్లి నరసమ్మ, కొర్లకుంట గ్రామంలోని రాజు తండ్రి రాములు ఇటీవలే మృతిచెందారు. మృతుల కుటుంబాలను పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ బృందం సోమవారం పరామర్శించారు. కార్యకర్తలను ఆదుకునేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామంటూ కాటా శ్రీనివాస్ గౌడ్ ఓదార్పునిచ్చారు. అలాగే జిన్నారం మండలం నల్తూరు గ్రామానికి చెందిన సురేష్ (కెఎస్‌జి యువసేన ప్రెసిడెంట్), అదే గ్రామానికి చెందిన రాజు, భాస్కర్ కూతురు అనారోగ్య పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారి నివాసాలకు వెళ్ళి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాటా శ్రీనివాస్ గౌడ్ వెంట జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు ధర్మ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు వడ్డె క్రిష్ణ, నర్సింగ్ రావు, ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వార్డు మెంబర్

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండలం ఎర్రారం గ్రామానికి చెందిన రెండో వార్డు మెంబర్ యాదమ్మ యాదయ్య బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం సంగారెడ్డిలో మాజీ ఉప ముఖ్య మంత్రి దామోదర్ రాజనర్సింహ కూతురు త్రిష సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడు బీరప్ప, సంగుపేట్ గ్రామ నాయకులు శంకర్ గౌడ్‌లు పాల్గొన్నారు.



నూతన ఎస్సైగా లక్ష్మారెడ్డి బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల ఎస్సై విజయ్ కృష్ణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పదోన్నతిపై జిల్లా కేంద్రానికి వెళ్లగా.. గుమ్మడిదల మండల ఎస్సైగా పి.లక్ష్మారెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు, మండల ప్రజా ప్రతినిధులు పదోన్నతి పై వెళ్లిన సీఐ విజయ్ కృష్ణతో పటు నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన పి.లక్ష్మారెడ్డిని శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన అనంతరం పోలీస్ శాఖ ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను నిర్మించి సమాజంలో పోలీసుల ఔన్నత్యాన్ని మరింత అత్యున్నత స్థానానికి తీసుకెళ్లిందన్నారు. నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మారెడ్డి గతంలో పనిచేసిన ఎస్సైకి సహకరించిన విధంగా శాంతి భద్రతల పట్ల ప్రతి ఒక్కరూ తనకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

పంటల పరిశీలన చేసిన జిల్లా అధికారి శివ ప్రసాద్



నవ తెలంగాణ- దౌల్తాబాద్ : మండలంలోని ఇందుప్రియల్ గ్రామంలో సాగుచేసిన పంటలను సోమవారం జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ పరిశీలించారు. అనంతరం రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల వలన పంట పొలాల్లో నిలిచిన నీటిని కాలువల ద్వారా తీసివేయాలని సూచించారు. అధిక వర్షాలు, అధిక తేమ వాతావరణం వలన పత్తి పంటపై తెగులు సోకే అవకాశం ఉందన్నారు. ఇలాంటి సమయంలో కపార్ ఆక్సీ క్లోరైడ్ మందును లీటర్ నీటిలో మూడు గ్రాములు కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వరిలో కలుపు నివారకు వరి నాటిన 3 రోజుల్లో ప్రిటిలాక్లోర్ 500 ఎం ఎల్ ను 10 కిలోల ఇసుకలో కలిపి చల్లుకోవాలన్నారు. చల్లుకునేటప్పుడు పొలంలో నీరు అధికంగా ఉంచకూడదన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మండల వ్యవసయాధికారి గోవిందరాజులు, ఏఈఓ మాధవి తోపాటు రైతులు పాల్గొన్నారు.

సైకిల్ పోటీల్లో సిద్దిపేట క్రీడాకారుల ప్రతిభ



నవ తెలంగాణ - సిద్దిపేట : ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లో జరిగిన సైకిల్ పోటీల్లో సిద్దిపేట్ జిల్లా ఖేలో ఇండియా సైక్లింగ్ స్టూడెంట్స్ పాల్గొని మంచి ప్రతిభ కనబరిచినట్లు డివైఎస్ఓ నాగేందర్ తెలిపారు. 16 సంవత్సరాల బాలికల (మాస్టార్ట్ 25 కి.మి) విభాగంలో పి. రవళి ద్వితీయ, కే. హర్షిత తృతీయ స్థానాల్లో బహుమతులు గెలుచుకున్నారని తెలిపారు. అండర్ 14 విభాగంలో రిజ్వానా బేగం, శ్రీహరిని, అండర్ 12 విభాగంలో జి సుప్రీత్. కె హర్షవర్ధన్, అండర్ బాలుర విభాగంలో 14 కే. పవన్, లాలు, కిషోర్,. విశ్వత్ రెడ్డి, అండర్ 16 బాలుర విభాగంలో ఎల్ అంజన్న , రఘు, వంశీ నాలుగు ఐదు స్థానాలు సాధించి బహుమతులు గెలుచుకున్నారనిన తెలిపారు. పోటీలో పాల్గొన్న క్రీడాకారులను, కోచ్ సంజీవ్‌ను స్పోర్ట్ హబ్ కన్వీనర్ పాల సాయిరాం, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ రామేశ్వర్, సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి వెంకట నరసయ్య వివిధ క్రీడా సంఘాల అధ్యక్ష , కార్యదర్శులు విజేతలకు అభినందనలు తెలిపారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి



నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాలు బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోనే అభివృద్ధి చెందుతున్నాయని ఎంపీపీ పాండు గౌడ్, జెడ్పీటీసీ మంగమ్మ రామచంద్ర యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు అన్నారు. సోమవారం మండలంలోని చేబర్తి గ్రామంలోని బీసీ కాలనీలో సర్పంచ్ అశోక్, ఉప సర్పంచ్ స్వామిలతో కలిసి సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాల పాలనలో జరగని అభివృద్ధి, సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మారుమూల గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్, పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్, గ్రామ వార్డు సభ్యులు గ్రామ బీఆర్ఎస్ నాయకులు రామచంద్రం, సత్యనారాయణ, నర్సింలు, యాదగిరి, గ్రామస్తులు తదితరులున్నారు.

నాసిరకం పనులకు కేరాఫ్ అడ్రస్ గజ్వేల్

యువజన కాంగ్రెస్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్



నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి అంతా నాసిరకంగా పనులు జరుగుతున్నాయనడానికి నిదర్శనమే ఐఓసీ భవనంలో వర్షాలకు నీళ్లు కారడమేనని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్ అన్నారు. సోమవారం గజ్వేల్‌లో విలేకరులతో మాట్లాడుతూ కేవలం కమిషన్, అవినీతితో తమ జేబులు నింపుకోవాటానికి పరిమితమై చేపడుతున్న ఇలాంటి పనులతో లీకేజీలకు కారణమవుతున్నారన్నారు. డివిజన్ స్థాయి అధికారుల కార్యాలయాలు ఉండే ఐఓసి భవనాలే లీకేజీలు జరిగితే నిరుపేదలకు ఇచ్చే డబుల్ బెడ్రూమ్స్‌ల నాణ్యత ఏ విధంగా ఉంటుందో అర్థమవుతుందన్నారు. అలాగే పట్టణంలో జరుగుతున్న అండర్ డ్రైనేజ్, రోడ్ల పనులు నాణ్యత లోపంతో పాటు మాస్టర్ ప్లాన్ కూడా సరిగా అమలు చేయడం లేదని ఆరోపించారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని చేస్తున్న జిమ్మికులను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, సుదర్శన్, వెంకటయ్య, పవన్ కళ్యాణ్, దుర్గి రాజు, గణేష్, సమీర్, మీర్జా జమీర్ బెగ్, అందిపూర్ బాల గౌడ్, రిజ్వాన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

నాటిన ప్రతి మొక్కను కాపాడాలి



నవతెలంగాణ-నంగునూరు

నాటిన ప్రతి మొక్కను కాపాడాలని పశువైద్య ఏడీలు డాక్టర్లు సత్యప్రసాద్ రెడ్డి, రవి కుమార్‌లు అన్నారు. సోమవారం మండలంలోని గట్లమల్యాల గ్రామ పశువుల వసతి గృహంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరితహారంలో వేయి మొక్కలు నాటేందుకు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రస్తుతం వంద మొక్కలు నాటామని, దశలవారీగా మరో తొమ్మిది వందలు నాటుతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిప్పని రమేష్, పశువైద్య అధికారి రాంరెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ నరేష్, పంచాయతీ కార్యదర్శి లలిత, టెక్నికల్ అసిస్టెంట్ నాగార్జున, బుద్ధి యాదగిరి, సంపత్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రభుత్వం ప్రాధాన్యత

గ్రామ దేవతల ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి
ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవ తెలంగాణ-గజ్వేల్

సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం బూరుగుపల్లి లో నిర్వహించిన గ్రామ దేవతల పూజల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాట్లాడారు. గ్రామదేవతల ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని , గ్రామాలకు రక్షణగా నిలుస్తున్న దేవతలకు ప్రతిఏటా మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల భవిష్యత్తు జోస్యం ఆకట్టుకుంది . గ్రామ సర్పంచ్ విజయవర్ధన్ రెడ్డి, ఉప సర్పంచ్ చంద్ర గౌడ్, మండల కో ఆప్షన్ నెంబర్ అబ్దుల్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజు, తదితరులు పాల్గొనగా , మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

డ్రం సీడర్ పద్దతితో అధిక లాభాలు



నవ తెలంగాణ-మద్దూరు

వరి పంట సాగులో డ్రం సీడర్ పద్ధతి ద్వారా అధిక లాభాలు పొందవచ్చని మద్దూరు ఏఈఓ రాకేష్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలో నర్సాయపల్లి గ్రామంలో మంతెన మహిపాల్ రెడ్డి పొలంలో డ్రం సీడర్‌తో వరి విత్తే పద్ధతిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రం సీడర్ పద్ధతి ద్వారా వరి పంట సాగు చేసుకుంటే అధిక దిగుబడి వస్తుందని రైతులకు సూచనలు చేశారు. పంట పెట్టుబడి తక్కువగా ఉంటుందని ఆయన తెలిపారు. 15 రోజుల ముందుగానే పంట కోతకు వస్తుందన్నారు రసాయన ఎరువులు తగు మోతాదులో వాడాలని సూచించారు.

నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి గ్రామంలోని నర్సరీని ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో హరితహారంలో నాటేందుకు మొక్కలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మొక్కల పెంపకంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఆయన వెంట ఎంపీఓ ఖాజా మోయినుద్దీన్, పంచాయతీ కార్యదర్శి మాధవ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు కొట్టుకుపోయిన రోడ్లకు మరమ్మతులు



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి గ్రామంలో వర్షాలకు కొట్టుకపోయిన రోడ్లకు పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ ఆధ్వర్యంలో మరమ్మతులు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాధవ్ యాదవ్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు పూర్తిగా గుంతల మయం కావడంతో మండల అధికారులు , సర్పంచ్ నాంపల్లి సవిత చంద్రశేఖర్ ఆదేశాల మేరకు రోడ్లకు మరమ్మతులు చేసినట్లు ఆయన తెలిపారు. గుంతలుగా ఉన్న దగ్గర ట్రాక్టర్లతో మొరం మట్టి పోయించి గుంతలు పూడ్చివేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి







నవ తెలంగాణ-కొండపాక

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మె 19వ రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా సిద్దిపేట రూరల్,అర్బన్ మండలాల కార్మికులకు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తాటోజు రవీంద్ర చారి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బర్మ కొమురయ్య, కొండపాక మండల నాయకులు జాలిగామ ప్రభాకర్, ఆరుట్ల నర్సింలు, పంజా శ్రీనివాస్, మోడిగే ఆంజనేయులు, తదితరులు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బర్మ కొమురయ్య, ఆరుట్ల నర్సింలు, జాలిగామ ప్రభాకర్, కొమ్ము నర్సింలు, ర్యాగల లక్ష్మణ్, పల్లె శ్రీనివాసు, మర్కుక్ పోశయ్య, నీరటి కలమ్మ, పిల్లి లచ్చవ్వ, పొట్టోల నరహరి, భోగి సాయికుమార్,, రవి కిష్టయ్య, కోడిపెల్లి చంద్రయ్య, చిలుముల భాగ్యలక్ష్మి, నర్సవ్వ పుష్ప, మల్లవ్వ లక్ష్మి, రాజవ్వ, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి : తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండల కేంద్రంలోని వ్యవసాయాధికారి కార్యాలయం వద్ద రైతు దంపతుల విగ్రహాలకు పంచాయతీ కార్మికులు వినతిపత్రం అందజేశారు. సోమవారం మండలంలోని అయా గ్రామాల పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 19వ రోజు కొనసాగింది..రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హరితహారం, పల్లెప్రగతి కార్యక్రమాలతో పాటు గ్రామాల పరిశుభ్రతకు పంచాయతీ కార్మికులు చేసిన సేవలను ప్రభుత్వం విస్మరించిదని కార్మికులు అవేదన వ్యక్తం చేశారు. కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేవరకు సమ్మె కొనసాగిస్తామని తెలిపారు.

నవతెలంగాణ-చేర్యాల : తమ సమస్యలను పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు ఎంపీపీ కార్యాలయం ఎదుట చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారం 19వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మిక, ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు పంతం రాజు మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించాలని 19 రోజుల నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులను క్రమబద్ధీకరించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.ఐలయ్య, బాబు, మల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-దౌల్తాబాద్ : గ్రామపంచాయతీ కార్మికులు 19 రోజులుగా సమ్మెను కొనసాగిస్తున్నా ప్రభుత్వం ఉలుకు పలుకు లేకపోవడం సిగ్గుచేటని సఫాయి కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు బోటుక రాములు అన్నారు. కార్మిక సమస్యలను పోరాడి సాధించుకునేంతవరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల రమ, బ్యాగరి లచ్చయ్య, బ్యాగారి కిషన్ , ఆంజనేయులు, రవి, మాందాపురం నాగయ్య, రాజలింగు నాగరాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట : న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు అండగా ఉంటామని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 19 రోజుల నుంచి తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం దున్నపోతు మీద వాన పడ్డట్లు వ్యవహరిస్తుందని ఎద్దేవా చేశారు. ప్రజల ఆరోగ్యం కోసం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. పంచాయతీ కార్మికుల ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం స్పందించి గ్రామ ఇన్సూరెన్స్ ప్రమాద, బీమా గ్రాట్యూటీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబానికి రూ.10 లక్షలు ఇన్సూరెన్స్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట మండల ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి, టీపీసీసీ ఫిషర్ మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాల తిరుపతి, ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు చిక్కుడు బాలమల్లు, మండల నాయకులు యెన్నం భూపాల్ రెడ్డి, అన్సార్, అఖిల్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బతుకమ్మ పాటలు పాడుతూ నిరసన వ్యక్తం చేశారు. సోమవారం నంగునూరు మండల ప్రజా పరిషత్తు కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 19వ రోజుకు చేరుకుంది. సీఎం కేసీఆర్ దయతలచి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పాటల రూపంలో పాడుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కారోబార్ల సంఘం మండల నాయకుడు పిల్లి రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకురాలు దేవులపల్లి బాల్ నరసవ్వ, దేవులపల్లి రాజమౌళి, బిల్లం బాలయ్య, చిట్యాల కనకయ్య, ఇప్పల రాజశేఖర్, మల్లయ్య, పర్శరాములు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- గజ్వేల్

గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెలో భాగంగా సోమవారం గజ్వేల్ పట్టణంలో చేతిలో చిప్ప పట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు వెంకట చారి మాట్లాడుతూ పాలకులు తమకు ఇచ్చిన హమీలను అమలు చేయకుండా కార్మికుల జీవితాలతో చెలగాటాలాడుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యల పట్ల స్పందించి చర్చలకు పిలవాలని ఆయన కోరారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని అన్నారు కార్మికులకు ఉద్యోగ భద్రత ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు బిజుగామ స్వామి, మహాలక్ష్మి, శ్రీనివాస్ ,నాంపల్లి తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-మద్దూరు

గ్రామ పంచాయతీ కార్మికులు 19 రోజులుగా నిలవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం వారిపై వివక్షత చూపుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని సీపీఎం మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, సీఐటీయూ మండల నాయకులు ఎండి షఫీ, లు సమ్మెకు సంఘీభావం తెలిపిన అనంతరం వారు మాట్లాడారు. సీఎం కేసీఆర్ గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల పూర్తిగా వివక్ష చూపుతున్నారని, 19 రోజులుగా వారు సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదని అన్నారు. గ్రామాలు పారిశుద్ధంగా ఉండాలంటే గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాలలో ఉండాలని సమ్మెలో ఉంటే గ్రామాలు అపరిశుభ్రంగా చేరి ప్రజలు అనారోగ్యాలకు గురవుతారని వారన్నారు. ప్రభుత్వం ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వం డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు నీరటి మహేందర్, రాజకుమార్, నాయకులు శేఖర్, కొమురెల్లి, వేణు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ తూప్రాన్ రూరల్ మనోహరాబాద్

గ్రామపంచాయతీ కార్మిక సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఆపేది లేదని గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె బాట పట్టడంతో గ్రామాల్లో చెత్త ఎక్కడికక్కడ పేరుకుపోయింది. చిత్త సేకరణ చేయకపోవడంతో గ్రామాలు డంప్ యార్డ్‌లను తలపిస్తున్నాయి. మనోహరాబాద్ మండల కేంద్రంలో పంచాయతీ సెక్రెటరీ బలవంతంగా ప్రవేట్ డ్రైవర్‌తో చెత్త సేకరణ చేయడంతో ట్రాక్టర్కు అడ్డంగా కూర్చొని నిరసన తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శి రూప గౌడ్ పోలీసులను పిలిపించి కార్మికులను బెదిరించారు. ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదని కార్మికులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్, స్వామి అంజయ్య రమేష్ రాములు మహేందర్ సత్యనారాయణ బాలమణి తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించకపోతే సకల జనులను ఏకం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సీపీఎం నాయకులు గూగులోత్ శివరాజ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ అన్నారు. సోమవారం గ్రామ పంచాయతీ కార్మికులకు సంఘీభావం ప్రకటించారు. సమ్మెలో పాల్గొని మాట్లాడే సమయంలో మంత్రి హరీశ్‌రావు రోడ్డుపై వెళుతుండగా సీపీఎం, ఏఐఎస్ఎఫ్ నాయకులు కార్మికులతో కలిసి మంత్రి వాహనానికి అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలీసులు అడ్డుకుని కాన్వాయ్‌ని పంపించారు. ఈ సందర్భంగా సీపీఎం, ఏఐఎస్ఎఫ్ నాయకులు శివరాజ్, జనార్ధన్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న చట్టబద్ధమైన న్యాయబద్ధమైన డిమాండ్లు పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. పారిశుద్ధ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని అన్నారు. కార్మిల్ల శ్రమతో అభివృద్ధి పేరా ప్రశంస పత్రాలు అందుకుంటున్నరని విమర్శించారు. నాయకులకు కార్మికుల శ్రమ గుర్తుకు రావట్లేదా అని ప్రశ్నించారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం చేయకపోతే సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో నాయకులు వేల్పుల ప్రసన్న కుమార్, గుగులోతూ రాజ్ నాయక్, కార్మిక నాయకులు దుర్గయ్య శ్రీనివాస్ లు,కార్మికులు పాల్గొన్నారు.

















ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు









నవ తెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, పాలక వర్గం ఆధ్వర్యంలో కేకు కట్ చేసి మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్ డీ సీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి. మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి కే టీ ఆర్ తండ్రికి తగ్గ తనయుడు గా సీఎం కెసిఆర్ అడుగు జాడల్లో ముందుకు సాగుతూ, యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు.

మాదాసు ఆధ్వర్యంలో..

మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో కేక్ కట్ చేసి మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలనికి ఎమ్మెల్సీ యదవరెడ్డి. ఎఫ్‌డీసీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల బాగుకోసం అహర్నిశలు తపించే వ్యక్తి కేటీఆర్ అన్నారు. మంత్రి కృషి వల్లే పెద్ద ఎత్తున పెట్టుబడులు రాష్టానికి వస్తున్నాయన్నారు. కేటీఆర్ జన్మదిన వేడుకలలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జక్కి ఉద్దీన్, ఆత్మ కమిటీ చైర్మన్ ఉడేం కృష్ణ రెడ్డి, ఎంపీపీ అమరావతి, పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, డైరెక్టర్లు, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బెండే మధు, ఆత్మ కమిటీ ఛైర్మన్ ఊడేం కృష్ణ రెడ్డి, మార్కెట్ వైస్ ఛైర్మన్ ఉపేందర్ రెడ్డి,కౌన్సిలర్లు గోపాల్ రెడీ, బొగ్గుల చందు, బాలమని, వివిధ కమిటీల డైరెక్టర్లు , సర్పంచ్‌లు ఎంపీటీసీలు, నాయకులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్ : రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను చేబర్తి గోదాముల వద్ద బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిహెచ్. రాజేశ్వర్ రావు (రాజు రావు) ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. కర్ణాకర్, ఈఎస్డబ్ల్యూసీ టీఏ ఎస్.రాంమోహన్, పీ.హరీష్, యు.వెంకటేష్, సందీప్, అనిల్, రాము, కృష్ణ,గోదాం, హమాలీ, తదితరులున్నారు..

నవతెలంగాణ-మద్దూరు : రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా మర్మముల గ్రామంలోని పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థుల సమక్షంలో వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలత మల్లేశం, సర్పంచ్ సుందరగిరి ప్రవంతి పరశురాములగౌడ్ ఆధ్వర్యంలో కేకును కట్ చేసి విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మెంబర్ జిలాని, మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు మంద సుమన్, వార్డు మెంబర్లు యువజన సంఘాలు గ్రామ పెద్దలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ -దుబ్బాక : రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన సందర్భంగా సోమవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని బస్టాండ్‌లో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆర్టీసీ కార్మికులతో కలిసి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు.జడ్పిటిసి కడ్తాల రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు దుబ్బాక బాలకృష్ణ గౌడ్,బత్తుల స్వామి,ఆస యాదగిరి,దివిటి కనకయ్య, బీఆర్ఎస్ నాయకులు రొట్టె రాజమౌళి, గన్నె భూమిరెడ్డి, గోనెపల్లి సంజీవరెడ్డి, అమ్మన మైపాల్ రెడ్డి, దొందడి తిరుపతిరెడ్డి, మంద లక్ష్మారెడ్డి, హార్డ్ వర్కర్ పండు, ఇస్తారిగల్ల చరణ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

బడుగులు బీఎస్పీ వైపే మొగ్గు

నవతెలంగాణ-బెజ్జంకి

రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలు బీఎస్పీ వైపే మొగ్గుచూపుతున్నారని మానకొండూర్ నియోజకవర్గ బీఎస్పీ అధ్యక్షుడు బోనగిరి ప్రభాకర్ స్పష్టం చేశారు. మండల పరిధిలోని వడ్లూర్ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ సోమవారం బీఎస్పీ రాష్ట్రాధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని అధికార పార్టీతో పాటు ఇతర పార్టీల నాయకులు, బడుగుబలహీన వర్గాల ప్రజలు బీఎస్పీలో పెద్ద సంఖ్యలో చేరేందుకు సుముఖంగా ఉన్నారని ప్రభాకర్ తెలిపారు.

అభివృద్ధి కోసం కలిసి రండి

నవ తెలంగాణ- గజ్వేల్ : అభివృద్ధి కోసం నియోజకవర్గంలోని మిగతా పార్టీ నాయకులు భారత రాష్ట్ర సమితి పార్టీతో కలిసి రావాలని ఎఫ్డిసి చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. సోమవారం వర్గల్ మండలం శాకరము గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా వేసి ప్రతాప్ రెడ్డి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు కృషితో గజ్వేల్ నియోజకవర్గం గత తొమ్మిది సంవత్సరాలుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించిందని తెలిపారు. అన్ని వర్గాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. దళితులకు దళిత బంధు, బీసీలకు బీసీల బంధు, మైనార్టీలకు లక్ష రూపాయల సహకారం ప్రభుత్వం అందిస్తున్న అన్నారు. పార్టీలో చేరిన వారు నిరుడు యాదగిరి, పంగ శ్రీనివాస్, హరికృష్ణ, స్వామి, కనకరాజు, నవీన్, బాబు, వెంకటేష్, ప్రశాంత్, చంద్రయ్య, తదితరులు బి ఆర్ ఎస్ పార్టీ లో చేరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, వర్గల్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రామకృష్టారెడ్డి, శా కారం.సర్పంచ్ ప్రభాకర్, మీడియా ఇన్చార్జి హైమద్ తదితరులు ఉన్నారు.

ఉద్యమకారుడు పరిపాలన చేయడం అనందనీయం

నవతెలంగాణ-బెజ్జంకి

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో బాగస్వాములైన ఉద్యమకారుల ఆత్మగౌరవానికి ప్రతీకగా రాష్ట్ర సీఎంగా ఉద్యమకారుడు కేసీఆర్ పరిపాలన చేయడం అనందనీయమని రాష్ట్ర ఆహార భద్రత మండలి సభ్యుడు ఓరుగంటి ఆనంద్ హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాదులోని ఇందిరపార్క్ వద్ద ఆగస్ట్ 20న నిర్వహించనున్న ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు గోడప్రతులను ఓరుగంటి ఆనంద్ ఉద్యమకారుల ఫోరం నాయకులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు భరోసా కల్పించేల ప్రత్యేక సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలనే విజ్ఞప్తితో ఆత్మగౌరవ సదస్సు నిర్వహిస్తున్నట్టు మానకొండూర్ నియోజకవర్గ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు ఎడ్ల జోగిరెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉద్యమకారులకు సముచిత కల్పిస్తుందని వారి సమస్యలను మాజీ ఎంపీ,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్ కుమార్ దృష్టికి ఇప్పటికే తీసుకెళ్లడం జరిగిందని, సానుకూలత వ్యక్తం చేసినట్టు ఓరుగంటి ఆనంద్ తెలిపారు. నియోజకవర్గ ఉద్యమకారుల ఫోరం నాయకులు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన ఎంపీపీ కరుణాకర్

నవతెలంగాణ-చేర్యాల

తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రం జనగామలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో చేర్యాల ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్,వైస్ ఎంపీపీ తాంద్ర నవీన్ రెడ్డి ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశంతోపాటు చేర్యాల మండలం నుంచి 20 మంది యువకులు రక్తదానం చేశారు.

.ఉద్యాన డిప్లొమా కోర్సు కు దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-ములుగు

మండలంలోని కొండ లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయంలో 2023-24 విద్యా సంవత్సరానికి 2 సం.రాల ఉద్యాన డిప్లొమా కోర్సు ఇంగ్లీషు మీడియంలో ప్రవేశం కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. పదవ తరగతి పాసైన లేదా పాలీసెట్ - 2023 నందు అర్హత పొందిన లేదా ఇంటర్ ఫెయిల్ అయి ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 25వ తేదీన కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని అధికారులు తెలిపారు. సీట్లు మిగిలినచో అదే రోజు దరఖాస్తు చేయని వారికి కూడా తక్షణ అడ్మిషన్లు జరుగుతాయని తెలిపారు. దరఖాస్తు చేయని వారు అన్ని ఒరిజిన సర్టిఫికెట్లు రెండు జిరాక్స్ కాపీలు శ్రీ కొండ లక్ష్మణ్ విశ్వవిద్యాలయం పేరున డీడీలు తీసుకురావాలని, ఎస్సీ ఎస్టీ పిహెచ్ అభ్యర్థులు అయితే రూ.600 లు, ఇతరులు అయితే రూ.1100 లతో కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని తెలిపారు. పూర్తి వివరాలకు వెబ్ సైట్ ను చూడాలన్నారు.